నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ద్రౌపది ముర్ముకు మంత్రి కేటీఆర్ అభినందనలు

హైదరాబాద్, జులై 22: భారత రాష్ట్రపతి ఎన్నికల్లో ఘనవిజయం సాధించి 15 వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న ద్రౌపది ముర్ముకు తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. భారత 15 వ రాష్ట్రపతి గా ద్రౌపదీ ముర్ము ఎన్నికయ్యారు. ప్రత్యర్థి యశ్వంత్? సిన్హాపై భారీ మెజార్టీతో విజయం సాధించి , భారత రాష్ట్రపతి పదవిని చేపట్టిన తొలి గిరిజన మహిళగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు , ద్రౌపదీ ముర్ము కు మద్దతు పలికిన నేతలు , ఆదివాసులు సంబరాలు చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ద్వారా ద్రౌపదీ ముర్ము కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా కేటీఆర్ ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు, గిరిజనుల రిజర్వేషన్ల బిల్లు, అటవీ హక్కుల చట్ట సవరణ బిల్లు తమ హయాంలో ఆమోదం పొందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇక ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా కు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఇక నిన్న ప్రధాని మోడీ ద్రౌపదీ ముర్ము ఇంటికి వెళ్లి అభినందనలు తెలుపగా , కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముర్ముకు అభినందనలు తెలిపి ఆమెకు మిఠాయి తినిపించారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సైతం ముర్ము నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం ఈ నెల 24తో ముగుస్తుంది. నూతన రాష్ట్రపతి గా ద్రౌపదీ 25న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

హైదరాబాద్ శనివారం 23-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 286 పేజీలు:6 వెల: రూ.1/-

ఇక ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సాయంత్రం కూడా ఓపీ సేవలు

హైదరాబాద్, జులై 22: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు రోగుల తాకిడి ఎక్కువైనందున.. ఇక నుంచి సాయంత్రం కూడా ఓపీ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆ శాఖ జారీ చేసింది.

అన్ని ప్రభుత్వ, మెటర్నిటీ హాస్పిటల్స్‌లో ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకే ఓపీ స్లిప్స్ పంపిణీ ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక మొదటి పేషెంట్ నుంచి చివరి రోగి వరకు అందర్నీ వైద్యులు పరీక్షించాలి. అన్ని పని దినాల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కూడా ఓపీ సేవలను అందుబాటులోకి తేవాలని ఆదేశించింది. మార్నింగ్ టైమ్‌లో రక్త నమూనాలను సేకరించి సాయంత్రం వరకు రిపోర్ట్స్ రెడీ చేయాలని చెప్పారు. సాయంత్రం ప్రారంభమయ్యే ఓపీ సేవల్లోనే సంబంధిత రోగులకు మందులు రాసి పంపించాలన్నారు. ఓపీ సమయాల్లో తప్పకుండా ల్యాబ్‌లు కూడా పని చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బోనాల పండుగ.. హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, జులై 22: ఈ నెల 24న లాల్ దర్వాజ బోనాల పండుగ నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. చార్మినార్, మీర్‌చౌక్, ఫలక్‌నుమా, బహదూర్‌పురా ఏరియాల్లో ఆది, సోమవారాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 11 గంటలకు వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు.మదీనా క్రాస్ రోడ్స్ నుంచి ఇంజిన్ బౌలి వరకు రహదారిని మూసివేయనున్నారు. చార్మినార్, చార్మినార్ బస్ టెర్మినల్, హిమ్మత్‌పురా, నాగుల్‌చింత, అలియాబాద్ రహదారులను కూడా మూసివేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. చార్మినార్, ఫలక్‌నుమా, నయాపూల్ వైపు ఆర్టీసీ బస్సులను అనుమతించబోమని వెల్లడించారు. సీబీఎస్, అఫ్జల్‌గంజ్, దారుల్‌షిఫా క్రాస్ రోడ్డు నుంచి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని వాహనదారులకు సూచించారు.

శ్రీవారి దర్శనానికి నేడు సీనియర్ సిటిజన్ల ఆన్‌లైన్ కోటా విడుదల

తిరుమల , జులై 22:తిరుమలలో శ్రీవారి దర్శనానికి గాను సీనియర్ సిటిజన్లకు ఆన్‌లైన్ కోటాను రేపు (శనివారం) ఉదయం 9 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. శారీరక వికలాంగులు, సీనియర్ సిటిజన్‌ల కోసం ఆగస్టు-2022 నెలకు సంబంధించిన ఆన్‌లైన్ కోటాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజు 1000 టోకెన్లు కేటాయించడం జరుగుతుందని వివరించారు. ఈ కేటగిరీ కిందకు వచ్చే భక్తులు ఈ టోకెన్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని సూచించారు.



హైదరాబాదీలకు అలెర్ట్..మరో రెండు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, జులై 22: తెలంగాణలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి కుండపోత వర్షాలు కురుస్తోన్నాయి. మరో రెండు రోజుల పాటు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పలు చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురియనున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైతేనే బయటకు రావాలని విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలకు వరద పోటెత్తింది. చెరువులు అలుగు పోస్తున్నాయి.హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. నగర వ్యాప్తంగా జోరుగా వర్షం కురుస్తోంది. రాబోయే మూడు గంటల్లో హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నగర వాసులు ఇండ్లకే పరిమితం కావాలని సూచించింది. రాబోయే 3 గంటల్లో 100 మి.మీ. పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ వర్షం జూలై నెలలో అతిపెద్ద వర్షంగా భావించొచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. కార్యాలయాలు, వ్యాపార సముదాయాల నుంచి తమ నివాసాలకు వెళ్లే వారు.. జాగ్రత్తలు పాటించాలని కోరారు. వర్షం నిలిచిన వెంటనే వాహనదారులు రోడ్లపైకి రావొద్దని విజ్ఞప్తి చేశారు. వర్షం ఆగిన గంట తర్వాత రహదారులపైకి రావాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.సుచిత్ర, చింతల్, కొంపల్లి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, రసూల్‌పురా, తిరుమలగిరి, బొల్లారం, కుషాయిగూడ, చిలకలగూడ, బేగంపేట్, కాప్రా ప్రాంతాల్లో కుండపోత వర్షం పడుతోంది. పలు కాలనీల్లోకి వరద నీరు నివాసాల్లోకి చేరింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. పలు కాలనీల్లో విద్యుత సరఫరాకు అంతరాయం కలిగింది.

హైదరాబాద్‌లో భారీ వర్షం.. వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల సూచన

హైదరాబాద్, జులై 22: హైదరాబాద్‌లో నేడు భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం సూచించింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆఫీసులు, వ్యాపారాలు, కాలేజీలు, స్కూళ్లకు వెళ్లేవారికి పోలీసులు పలు సూచనలు చేశారు. వర్షం నిలిచిన వెంటనే వాహనదారులు రోడ్లపైకి రావద్దని చెప్పారు. వర్షం ఆగిన గంట తర్వాత రహదారులపైకి రావాలని సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కోకుండా ఉండవచ్చని తెలిపారు. రోడ్లపై నెమ్మదిగా వెళ్లాలని చెప్పారు.

షియర్ జోన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. నేడు, రేపు ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, నగరంలో అక్కడక్కడా భారీ వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది.

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. లంగర్‌హౌస్, గోల్కొండ, కార్వాన్, అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, రాయదుర్గం, గచ్చిబౌలి, ఫిలింనగర్, పంజాగుట్ట, కూకట్‌పల్లి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చర్లపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, రామంతపూర్, ఉప్పల్, బోడుప్పల్, పిర్జాదీగూడ, మేడిపల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనరస్థలిపురం, హయత్‌నగర్, తుర్కయాంజాల్, ముషీరాబాద్, చిక్కడపల్లి, విద్యానగర్, రాంనగర్, సికింద్రాబాద్ స్టేషన్, కాచిగూడ, తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

విశ్వబ్రాహ్మణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీపికబురు

హైదరాబాద్, జులై 22: తెలంగాణలోని విశ్వబ్రాహ్మణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గుడ్ న్యూస్ తెలిపారు. విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం కోసం ఐదు ఎకరాల భూమి, 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీచేశారు. ఉప్పల్ భగయత్లో విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల స్థలాన్ని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు సీహెచ్ ఉపేంద్ర సందర్శించారు. విశ్వబ్రాహ్మణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు సీఎం కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

2014 కు ముందు ఏ ప్రభుత్వం కూడా మన విశ్వబ్రాహ్మణులకు ఒక్క ఎకరం భూమి కూడా కేటాయించలేదు. మన అభివృద్ధికి కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధా వహించి రాష్ట్రంలోని 20 లక్షల మంది మన విశ్వబ్రాహ్మణులకు 5 ఎకరాల భూమి, 5 కోట్లు కేటాయించడం అంటే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించడం అని ఉపేంద్ర అన్నారు.

"విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవ భవనాన్ని" నిర్మించడం అంటే తెలంగాణలోని 20 లక్షల మంది విశ్వబ్రాహ్మణ పౌరులకు, వారి పిల్లల అభివృద్ధి కొరకు భరోసా లభించినంటే అని తెలిపారు. భవిష్యత్తులో మన విద్యార్థుల విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, వృత్తుల ఆధునీకరణ కోసం ఈ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం దిక్సూచిగా నిలవనుందని చెప్పుకొచ్చారు.

మహబూబాబాద్ జిల్లాలో.. వరదలో చిక్కుకున్న స్కూల్ బస్

మహబూబాబాద్, జులై 22 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి. కాగా, వర్షాలకు నర్సింహులపేట మండలం కొమ్ముల పంచ కొత్త చెరువు జోరుగా మత్తడి పోస్తున్నది.

అయితే రోడ్డు పైనుంచి వరద పారుతుండటంతో ఆర్యభట్ట స్కూల్ బస్సు వరదల్లో చిక్కుకున్నది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి విద్యార్థులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎనిమిదేళ్లలోనే ఎడ్యుకేషన్ హబ్‌గా రాజన్నసిరిసిల్ల: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 22: ఎనిమిదేళ్లలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్లలోని బీసి స్టడీ సర్కిల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అభ్యర్థులకు రూ.2 లక్షల విలువైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. సిరిసిల్లలోని సినారె కళామందిరంలో 500 మందికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. వంద పైచిలుకు మందికి ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరో 134 స్టడీ సర్కిళ్లను సీఎం కేసీఆర్ మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో సిరిసిల్ల, వేములవాడ దుర్భిక్ష ప్రాంతాలుగా ఉండేవని, సాగు జలాలు అటుంచి తాగునీటికి కూడా గోసపడే పరిస్థితి ఉండేదని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. బోర్లు వేసి బొక్కబోర్లా పడ్డ తెలంగాణ.. నేడు సాగు, తాగునీటి రంగంలో స్వయం సమృద్ధి సాధించిందని తెలిపారు. 75 ఏళ్లలో ఎవ్వరూ చేయనివిధంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటయ్యాక మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నామని, కాళేశ్వరంసహా అనేక ప్రాజెక్టులు కట్టి నీటిగోస తీర్చామన్నారు. ఫలితంగా తెలంగాణ.. దేశంలోనే ధాన్యపు బాండాగారంగా మారిందన్నారు.

పెరిగిన భూగర్భజాలాలు ట్రైనీ ఐఏఎస్‌లకు ఓ పాఠం

సిరిసిల్ల జిల్లాలో మధ్య మానేరు జలాశయం, అన్నపూర్ణ రిజర్వాయర్ కట్టామని, సాగునీటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్వయం సమృద్ధి సాధించిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శిక్షణ ఐఏఎస్‌లకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు మీటర్లు పెరిగిన భూగర్భ జలం ఓ పాఠంగా మారిందని చెప్పారు. తెలంగాణ వచ్చిన కొత్తలో తలసరి ఆదాయం 1,24,000 ఉండేదని, ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం 2,78,000కు అంటే 130 శాతం పెరిగిందని కేటీఆర్ స్పష్టంచేశారు. ఇవి రిజర్వ్ బ్యాంకు చెప్పిన లెక్కలని చెప్పారు. 2014లో తెలంగాణ జీఎస్డీపీ 5,60,000 కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం 11,55,000 కోట్లని అంటే 128 శాతం పెరిగిందని వివరించారు. అదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం 1,49,000 మాత్రమేనని తెలిపారు.

భారత దేశంలోని 28 రాష్ట్రాల్లో తెలంగాణ భౌగోళికంగా 11, జనాభాలో 12 స్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. దేశానికి అన్నం పెడుతున్న రాష్ట్రాల్లో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి సాధించడం వల్లే గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఎనిమిదేళ్లలో దేశానికి ఆర్థిక బోదకశక్తిగా తెలంగాణను నిలిపామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఎనిమిదేళ్లలో దేశానికి ట్యాక్సుల రూపంలో రూ. 3,65,797 కోట్లు ఇచ్చామన్నారు. దేశం నుంచి 1,68,000 కోట్లు తిరిగి తెలంగాణకు వచ్చాయని పేర్కొన్నారు.

నిధుల విషయంలోనూ స్వయం సమృద్ధి సాధించినట్లు తెలిపారు. దేశ నిర్మాణంలో తెలంగాణ గొప్ప పాత్ర వహిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు 8 లక్షలేనని, నిరుద్యోగులు, ఫ్రెషర్స్‌కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కలిస్తున్నామని తెలిపారు. మొదటి ఐదేళ్లలో రాష్ట్రంలో 1,32,000 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని, రెండో దఫా 81 వేల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల్లో 35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే.. ప్రధానమంత్రి కేవలం 10 లక్షల పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగార్థులందరూ సెల్‌ఫోన్ పక్కనపెట్టి అంకిత భావంతో చదివితే రాష్ట్ర, కేంద్ర ఉద్యోగాలు చేజిక్కించుకోవచ్చని వెల్లడించారు. ప్రతిభ ప్రాతిపదికనే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

24 వారాల గర్భాన్ని తీసివేయవచ్చు.. సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ, జులై 22: సుప్రీంకోర్టు ఓ కేసులో కీలక తీర్పును వెలువరించింది. ఒకవేళ అవివాహిత గర్భం దాల్చితే, ఆ గర్భాన్ని 24 వారాల సమయంలోనూ తొలగించుకునే అవకాశాన్ని సుప్రీం కల్పించింది. దీనికి సంబంధించి గురువారం ఓ కేసులో తీర్పునిచ్చింది. ఇష్టపూర్వక సంబంధం వల్ల ఏర్పడిన గర్భాన్ని తొలగించేందుకు అవకాశం ఇవ్వాలని ఆదేశించింది. జస్టిస్ డీవై చంద్రచూడ్, సూర్య కాంత్, ఏఎస్ బొప్పన్నలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఓ అవివాహిత మహిళ తన 23 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆ కేసులో సుప్రీం తీర్పునిస్తూ.. ఆ మహిళ సమస్యను పరిష్కరించేందుకు ఇద్దరు డాక్టర్లతో మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు.

24 వారాల గర్భాన్ని తొలగిస్తే అప్పుడు ఆ మహిళ ప్రాణాలకు ఏదైనా ముప్పు వాటిల్లుతుందా అని కోర్టు ఆ బోర్డును ప్రశ్నించింది. ఎంటీపీ యాక్ట్ ప్రకారం గర్భాన్ని తొలగించండి అంటూ కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఎంటీపీ చట్టంలో సవరణ చేయాలని, భర్త స్థానంలో భాగస్వామి అనేపదాన్ని కూడా జోడించాలని కోర్టు సూచించింది. పార్లమెంట్ చట్టం ప్రకారం అవివాహితను చేర్చేందుకు భాగస్వామి అన్న పదాన్ని ఎంటీపీ యాక్ట్‌లో వాడాలని కోర్టు తెలిపింది. అవివాహిత అన్న ఒకే ఒక్క ఉద్దేశంతో ఆమెకు అన్యాయం చేయరాదు అని కోర్టు తన తీర్పులో చెప్పింది.

వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి

వికారాబాద్ , జులై 22వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల సమీపంలో జాతీయ రహదారిపై కారు ? బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. యువకులు ప్రయాణిస్తున్న బైక్ నుజ్జునుజ్జు అయింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులను మహేశ్(20), నరేశ్ (25)గా పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బీచ్‌లో ఫొటోషూట్.. ఫొటోగ్రాఫర్ గల్లంతు..

అమరావతి, జులై 22: అనకాపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని అచ్యుతాపురం మండలం తంతడి బీచ్‌లో ఫొటోషూట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. హైదరాబాద్‌కు చెందిన ఫొటో గ్రాఫర్ శ్రీనివాస్ కొత్త జంటకు ఫొటో షూట్ కవరేజ్ కోసం అనకాపల్లి జిల్లాకు వెళ్లాడు. ఫొటో షూట్ కోసం నీటి ప్రవాహాన్ని గమనించకుండా నీటిలో దిగాడు. దీంతో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.

ఇక ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సాయంత్రం కూడా ఓపీ సేవలు

హైదరాబాద్, జులై 22: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు రోగుల తాకిడి ఎక్కువైనందున.. ఇక నుంచి సాయంత్రం కూడా ఓపీ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆ శాఖ జారీ చేసింది.

అన్ని ప్రభుత్వ, మెటర్నిటీ హాస్పిటల్స్‌లో ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకే ఓపీ స్లిప్స్ పంపిణీ ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక మొదటి పేషెంట్ నుంచి చివరి రోగి వరకు అందర్నీ వైద్యులు పరీక్షించాలి. అన్ని పని దినాల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కూడా ఓపీ సేవలను అందుబాటులోకి తేవాలని ఆదేశించింది. మార్నింగ్ టైమ్‌లో రక్త నమూనాలను సేకరించి సాయంత్రం వరకు రిపోర్ట్స్ రెడీ చేయాలని చెప్పారు. సాయంత్రం ప్రారంభమయ్యే ఓపీ సేవల్లోనే సంబంధిత రోగులకు మందులు రాసి పంపించాలన్నారు. ఓపీ సమయాల్లో తప్పకుండా ల్యాబ్‌లు కూడా పని చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



తొలి గిరిజన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షలు

దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన భారత రాష్ట్రపతిగా తొలి హిందూ గిరిజన మహిళ భాజపా/యన్‌డిఏ అభ్యర్థిని నామినేషన్ వేయడం, అధిక మెజారిటీతో సులభంగా ఎన్నిక కావడం చకచక జరిగి పోయింది. విద్యావంతురాలైన మాజీ జార్ఖండ్ తొలి గవర్నర్, పూర్వ ఒడిసా రాష్ట్ర మంత్రిగా 64 ఏళ్ళ ద్రౌపదీ ముర్మును భాజపా నేతృత్వంలోకి యన్‌డిఏ నిర్ణయించడంతోనే ప్రతిపక్షాల ఐక్యతకు చిచ్చు పెట్టడమే కాకుండా గెలుపు లాంఛనప్రాయమనే అభిప్రాయాలు సర్వవ్యాప్తం అయ్యాయి. మన్యం మహిళ, ఆదివాసీ అతివ, గిరిజన పక్షపాతి రాష్ట్రపతిగా తొలి సారి ఎన్నిక కావడం 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఓ అపూర్వ ఘట్టం.

భారత తొలి గిరిజన రాష్ట్రపతి – భాద్యతలు అనేకం:

2011 జన గనన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా జనాభాలో 8.6 శాతం, అనగా 10.4 కోట్ల గిరిజనులు ఉన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో కెబినెట్ రూపంలో నడుస్తున్న ప్రభుత్వంలో రాష్ట్రపతి రాజ్యాంగ సర్వోన్నత అధిపతిగా వ్యవహరిస్తారు. ముర్ము అభ్యర్థిత్వాన్ని యన్‌డిఏ ప్రతిపాదించినపుడే దేశ గిరిజనుల నుంచి హర్షంతో పాటు కొంత మందిలో అనుమానాలు కూడా వెలువడడం చూసాం. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ఎన్నికైనా తమ జీవితాల్లో పెద్ద మార్పు ఏమీ ఉండదనే అభిప్రాయాలు సాధారణంగానే వినిపించాయి. ఝార్ఖండ్ గవర్నర్‌గా ముర్ము గిరిజన తెగలకు లబ్ధి చేకూరే ప్రతిపాదనలను కూడా చేయలేక పోయారనే వార్తలు కూడా వినిపించాయి. ప్రభుత్వాల ప్రైవేటీకరణ పాలసీ, అభివృద్ధికి ఆమడ దూరంగా నిలవడం పరిపాటైంది. గిరిజన మారుమూల ప్రాంతాల్లో కూడా నేడు నగర వాసులకు పాకడంతో వారి జీవన విధానాలు, అరుదైన సంస్కృతులలో గణనీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా 7 జిల్లాల్లో 181 మునిసిపాలిటీలు పని చేస్తున్నాయి. ఇలా తమ గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పట్టణ వాసనలు వ్యాపించడంతో ఆదివాసీల ఆచార వ్యవహారాలకు, సాధారణ జీవనశైలికి ఆటంకాలు కలుగుతున్నాయి. జాతీయ నేర రికార్డుల విభాగం వివరాల ప్రకారం 2019తో పోల్చితే 2020లో యస్‌టీలపై 9.3 శాతం కేసులు పెరగడం గమనించారు.

ముర్ముపైననే గిరిజన తెగల ఆశలు:

దళిత వర్గ రాష్ట్రపతిగా రామనాథ్ కోవింద్ పదవీ కాలం ముగిసినా, ఆ వర్గ ప్రజల్లో పెద్ద మార్పులు ఏవీ రాలేదని వినిపిస్తున్నది. ఒకవేళ ముర్ము రాష్ట్రపతి పదవీ కాలం కూడా ఇలాగే ముగిస్తే గిరిజన తెగల బతుకులు అభివృద్ధికి దూరంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వారి బతుకులు అడవులకే పరిమితం కావడం జరుగవచ్చు. గిరిజనుల భూములు బలవంతంగా లాక్కోవడం, పోడు సమస్య మంటలు చెలరేగడం, అభివృద్ధి ఫలాలు అందకపోవడం, అటవీ హక్కులను లాక్కోవడం, ప్రాజెక్టుల పేరుతో ఆదివాసులను బలవంతంగా ఖాళీ చేయించడం, గిరిజనులపై జరుగుతున్న అత్యాచారాలు, పునరావాస వసతులు కల్పించక పోవడం, రుణ సౌకర్యాలను తగ్గించడం లాంటి పలు గిరిజన సమస్యలకు సరైన పరిష్కారాలు ఇవ్వడంలో ద్రౌపదీ ముర్ము కృషి చేయాలని దేశ ఆదివాసీలే కాకుండా భాద్యతగల పౌరులు కోరుకుంటున్నాడు. ఆదివాసీ ఆవాస ప్రాంతాలను మైనింగ్, భారీ ప్రాజెక్టులు మింగకుండా చూడాల్సిన కనీస భాద్యత ముర్ము మీద సహజంగానే ఉంటుంది. సర్వోన్నత రాజ్యాంగ పదవిని అలంకరించిన ద్రౌపదీ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, రాజ్యాంగ అమలుకు కృషి చేస్తూ, తన వర్గ గిరిపుత్రుల అభ్యున్నతికి కంకణ బద్దురాలు కావాలని కోరుకుందాం.

వ్యక్తిగత జీవితం:

20 జూన్ 1958న ఒడిసాలోని మయూర్భంజ్ జిల్లా, బైడపోసి అనబడే మారుమూల గ్రామంలో సంతాలీ ఆదివాసి గిరిజన హిందూ కుటుంబంలో జన్మించిన ద్రౌపదీ ముర్ము ఉన్నత విద్య రమాదేవి మహిళా కళాశాల నుంచి బిఏ డిగ్రీ పొందారు. తండ్రి బిరాంచి నారాయణ్ తాండు, తాతలు గ్రామ పంచాయతీ పెద్దలుగా పేరును గడించారు. బ్యాంకు ఉద్యోగి శ్యాంచరణ్ ముర్మును వివాహమాడిన ద్రౌపదీ ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఇతిషాకు జన్మనిచ్చినా, దురదృష్టవశాత్తు ఇద్దరు కుమారులు, భర్త అకాల మరణం కూడా మరణించడంతో మనోవేదనను అనుభవించారు. డిగ్రీ పూర్తి చేసిన అనంతరం రాయ్‌రంగాపూర్‌లోని శ్రీ అరబిందో సంస్థలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగపర్వం ప్రారంభించి, ఒడిసా ప్రభుత్వంలో వ్యవసాయ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరారు.

రాజకీయ జీవితం:

1997లో భారతీయ జనత పార్టీలో సభ్యురాలిగా చేరి రాయ్‌రంగాపూర్ పంచాయత్ కైన్సిలర్‌గా ఎంపికై రాజకీయ జీవితం ప్రారంభించారు. మయూర్‌భంజ్ జిల్లా భాజపా అధ్యక్షురాలిగా, ఒడిసా రాష్ట్ర భాజపా యస్‌టి మోర్చా విభాగానికి అధ్యక్షురాలిగా పని చేశారు. భాజపా, బిజెడి సంకీర్ణ ప్రభుత్వంలో రాయ్‌రంగాపూర్ అసెంబ్లీ స్థానానికి యంయల్‌ఏగా ఎంపికై 2000-04 మధ్య రాష్ట్ర వాణిజ్య/రవాణా/మత్స్య/పశుసంవర్ధక శాఖల మంత్రిగా సేవలు అందించారు. 2000, 2004లో రెండు సార్లు శాసన సభ్యురాలిగా ఎంపికై ఉత్తమ యంయల్‌ఏగా ఒడిసా అసెంబ్లీలో 'నీలకంఠ పురస్కారం' అందుకున్నారు ద్రౌపదీ ముర్ము. 2015-21 కాలానికి జార్ఖండ్ రాష్ట్ర తొలి గవర్నర్‌గా సేవలు అందించిన మన్యం ముద్దు బిడ్డ ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతికి పాటు పడుతూ బడుగులు, అల్పాదాయ వర్గాల సాధికారతకు కృషి చేశారు.

బహుముఖీ ప్రతిభ:

దేశ స్వాతంత్ర్యానంతరం జన్మించి రాష్ట్రపతిగా ఎన్నికైన తొలి అభ్యర్థిగా ద్రౌపదీ ముర్ము ప్రత్యేకత చాటుకున్నారు. ఉపాధ్యాయురాలు, సామాజిక సేవా కార్యకర్త, విలువలు కలిగిన రాజకీయవేత్త, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా పలు రంగాల్లో విస్తృత సేవలందించిన ఆదివాసీ అతివ ముర్ము దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత పదవికి వన్నెతేనున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఝార్ఖండ్ రాష్ట్ర గవర్నర్‌గా పూర్తి కాలం సేవలందించిన తొలి భారతీయ మహిళగా పేరు తెచ్చుకున్నారు. దేశ తొలి ఆదివాసీ రాష్ట్రపతిగా, స్వతంత్ర భారతంలో జన్మించిన తొలి అభ్యర్థిగా, రెండవ మహిళ రాష్ట్రపతిగా పలు ప్రత్యేకతలను స్వంతం చేసుకోనున్న ద్రౌపదీ ముర్ము ఏ పదవిని అలంకరించినా తన భవిష్యత్తు జీవితం ఫలప్రదంగా సాగాలని, బలహీన వర్గాలకు దారి దీపం కావాలని, దేశ పరువు ప్రతిష్టలు కాపాడగల బహుముఖీన ప్రతిభావంతురాలిగా దేశ ప్రతివ్వను ఇనుమడింపజేయగలదని దేశ సామాన్య ప్రజలు కూడాగట్టిగా విశ్వసిస్తున్నారు. 2009 వరకు తనకంటూ స్వంత ఇల్లు కూడా లేని ముర్ము ప్రదర్శించిన నైతిక విలువలు నేటి డిజిటల్ కాలపు అవినీతి రాజకీయవేత్తలకు మార్గదర్శకం చూపాలని ఆశిద్దాం. మన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జాతీయ భావాల్ని నింపిన జెండా పండుగ ర్యాలీ

హైదరాబాద్, జులై 22: 22 జూలై 1947 రోజున భారత రాజ్యాంగ అసెంబ్లీ సమావేశంలో మన నేటి జాతీయ పతాకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన శుభ గడియలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 22 జూలై రోజున జాతీయ పతాక ఆమోద దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడి కనీస బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ జి వి శ్యాంప్రసాద్ లాల్ భావోద్వేగంతో అన్నారు. ఈ రోజు కరీంనగరంలోని లయన్స్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భరతజాతికి హృదయ స్పందన మన జాతీయ జెండా అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకంలోని కాషాయం ధైర్య త్యాగాలను, తెలుపు శాంతి సత్యాలను, ఆకుపచ్చ వర్ణం సంపద, నమ్మకాలను సూచిస్తో మనల్ని నడిపిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఏట ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ నగరవాసుల్లో దేశభక్తిని జాగృతం చేయడం ముదావహం అన్నారు.

కరీంనగర్ బస్ స్టాండ్ వద్ద జెండా పండుగ ర్యాలీని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గవర్నర్ నారాయణ రెడ్డి ప్రారంభించగా యన్‌సిసి కెడెట్లు, లయన్స్ దేశ భక్తికి సంబంధించిన నినాదాలు చేస్తూ టవర్ సర్కిల్ వరకు కొనసాగింది. టవర్ సర్కిల్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి నిత్య జనగణమన గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్లు హనుమాండ్ల రాజిరెడ్డి, నడిపల్లి వెంకటేశ్వర రావు, పిడిజీలు చిదుర సురేశ్, కొండా వేణుమూర్తి, సమన్వయ కర్తలు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి,లింగరాజు కోదండరాములు, సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, ఆర్‌సిలు సాయినేని నరేందర్, ఇనుగుర్తి రమేష్, జడ్‌సిలు వడుకాపురం జగదీశ్వరాచారి, అబ్దుల్ మతీన్, నగర క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు, నగర పౌరులు రమేష్, వ్యాపార సంఘ బాధ్యులు, సీనియర్ లయన్స్, యన్‌సిసి సిబ్బంది, సామాన్య ప్రజలు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న 'ఆజాదీకి రైల్ గడీ ఔర్ స్టేషన్స్' వేడుకలు

న్యూఢిల్లీ, జులై 22: భారతీయ రైల్వేలు 23 జూలై, 2022న ఢిల్లీలో 'ఆజాదీ కి రైల్ గడీ ఔర్ స్టేషన్స్' ఐకానిక్ వీక్ సెలబ్రేషన్‌ల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించనున్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా భారతీయ రైల్వే జూలై 18 నుండి జూలై 23 వరకు 'ఆజాదీ కి రైల్ గడీ ఔర్ స్టేషన్స్' వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో గుర్తించిన 75 స్టేషన్లు/ 27 రైళ్ల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.

అన్ని జోన్‌లు/డివిజన్‌లు వాటి నామినేటెడ్ స్టేషన్‌ల ద్వారా (మొత్తం 75 ఫ్రీడమ్ స్టేషన్‌లు) ముగింపు కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కనెక్ట్ చేయబడతాయి. వీసీ ద్వారా జనరల్ మేనేజర్లు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ మేరకు రైల్వే బోర్డు ఇప్పటికే అన్ని జోనల్ రైల్వేల జనరల్ మేనేజర్‌లకు లేఖ రాసింది.

ఈ వేడుక అన్ని జోన్‌లు/డివిజన్‌లలో వారి నామినేటెడ్ స్టేషన్‌ల ద్వారా (మొత్తం 75 ఫ్రీడమ్ స్టేషన్‌లు) టూ వే కమ్యూనికేషన్ లింక్‌తో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

టిడిపి సీనియర్ నేత కేసీ నారాయణ కన్నుమూత -సంతాపం తెలిపిన చంద్రబాబు..పార్టీ నేతలు

అమరావతి, జులై 22: టిడిపి సీనియర్ నేత కేసీ నారాయణ కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.. శుక్రవారం గుంతకల్లులోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. కేసీ నారాయణ మృతి పట్ల అధినేత చంద్రబాబు, నేతలు, కార్యకర్తలు సంతాపం తెలిపారు. అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె. సి నారాయణ మృతి బాధాకరమన్నారు చంద్రబాబు. నారాయణ పార్టీకి అందించిన సేవలు అనిర్వచనీయమని.. జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూభూతి తెలుపుతూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అంటూ సంతాపాన్ని తెలియజేశారు.

ఏక కాల ఉపయోగిత ప్లాస్టిక్స్‌పై నిషేధం

న్యూఢిల్లీ, జులై 22: పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 12 ఆగస్టు, 2021న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సవరణ నియమాలు, 2021ని తెలియజేసింది. తక్కువ వినియోగాన్ని కలిగి ఉన్న క్రింది గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వినియోగాన్ని నిషేధించింది. అలాగే 1 జూలై, 2022 నుండి అమల్లోకి వచ్చే అధిక మొత్తం, తక్కువ వినియోగం గల చెత్త వివరాలు ఇవి:

ప్లాస్టిక్ కర్రలతో కూడిన చెవి బడ్స్, బెలూన్‌లకు ఉపయోగించే ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, మిఠాయిలకు ఉపయోగించే కర్రలు, ఐస్‌క్రీంలలో ఉపయోగించే కర్రలు, పాలీస్టైరిన్ థిఫర్మోకోల్‌రి అలంకరణ కోసం వినియోగించేవి;

ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, గడ్డి, ట్రేలు, స్వీట్ బాక్స్‌ల చుట్టూ ఫిల్మ్‌లు చుట్టడం లేదా ప్యాకింగ్ చేయడం, ఆహ్వాన పత్రికలు మరియు సిగరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ లేదా ఖఎఅ బ్యానర్లు, స్టిరర్లు వంటి కత్తిపీటలు.

డెబ్బై-ఐదు మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వినియోగాన్ని సైతం ఈ నోటిఫికేషన్ నిషేధించింది. ఇది సెప్టెంబర్ 30, 2021 నుండి అమలులోకి వస్తుంది. అలాగే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వినియోగ నిషేధం డిసెంబర్ 31, 2022 నుంచి అమల్లోకి వస్తుంది. అలాగే, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు మరియు/లేదా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 కంటే ఎక్కువగా గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై పూర్తి లేదా పాక్షిక నిషేధానికి సంబంధించిన నిబంధనలను ప్రవేశపెట్టడానికి ముప్పై నాలుగు రాష్ట్రాలు/యూటీలు ఇప్పటికే సవరించిన నోటిఫికేషన్‌లు/ఆర్డర్‌లను జారీ చేశాయి.

ముసాయిదా నోటిఫికేషన్‌ను ప్రచురించిన తేదీ నుండి అరవై రోజుల వ్యవధిలో వాటాదారుల నుండి అభ్యంతరాలు మరియు సూచనలను కోరుతూ మంత్రిత్వ శాఖ 11 మార్చి, 2021న భారత గెజిట్‌లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రచురించింది. సంబంధిత మంత్రిత్వ శాఖలతో ముందస్తు సంప్రదింపుల తర్వాత డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కూడా తీసుకువచ్చారు. అందిన అన్ని వ్యాఖ్యలు/సూచనలను పరిశీలించిన తర్వాత తుది నోటిఫికేషన్ ప్రచురించారు. ఇంకా, గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధానికి సంబంధించి వాటాదారులకు అవగాహన కార్యక్రమాలు మరియు సామర్థ్య నిర్మాణ వర్క్‌షాప్‌లు నిర్వహించారు.

గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సవరణ నియమాలు, 2021 ఆగస్టు 12, 2021 నుండి తెలియజేశారు. అలాగే ఇది జూలై 1, 2022 నుండి అమలులో ఉంది. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓఓఇ యూనిట్లకు మద్దతునిచ్చే పథకాలను కలిగి ఉంది. ఇది ప్రత్యామ్నాయాలు / ఇతర ఉత్పత్తులకు మారడం కోసం నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీలో ఇంతకు ముందు పాల్గొన్న అటువంటి యూనిట్లకు మద్దతునిస్తుంది. ఈ పథకాలు స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, అవగాహన కల్పించడం, మార్కెటింగ్ సపోర్ట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సపోర్ట్‌కి సంబంధించి సహాయాన్ని అందిస్తాయి.

పర్యావరణం, అటవీ ఉ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

'హర్ ఘర్ తిరంగా అభియాన్' ను బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 22: 'ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్యమం' ('హర్ ఘర్ తిరంగా అభియాన్') ను బలపరచవలసిందంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజల కు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య భారతదేశాని కి ఒక జెండా అనేది ఉండాలని స్వప్నించినటువంటి వ్యక్తుల యొక్క అసాధారణమైన సాహసాన్ని మరియు ప్రయాసల ను కూడా శ్రీ నరేంద్ర మోదీ గుర్తు కు తెచ్చుకొన్నారు. మువ్వన్నెల జెండా తో అనుబంధాన్ని కలిగి ఉన్నటువంటి కమిటీ మరియు పండిత్ నెహ్రూ గారు ఆవిష్కరించినటువంటి తొలి త్రివర్ణ పతాకం గురించిన కొన్ని ఆసక్తిదాయక అంశాల ను కూడా ఆయన ఈ సందర్భం లో శేర్ చేశారు. జులై 22వ తేదీ కి మన చరిత్ర లో ఒక విశేషమైన ప్రాసంగికత ఉంది, ఎందుకంటే 1947వ సంవత్సరం లో ఇదే రోజు న మన జాతీయ పతాకాన్ని అంగీకరింపచేసుకోవడం జరిగింది అని ఆయన అన్నారు.

"ఈ సంవత్సరం లో, ఎప్పుడైతే మనం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటున్నామో ? రండి, మనం 'హర్ ఘర్ తిరంగా అభియాన్' ను పటిష్టం చేద్దాం. ఆగస్టు 13వ తేదీ మరియు ఆగస్టు 15వ తేదీ ల మధ్య కాలం లో మీ మీ ఇళ్ళ లో మీరు అందరూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడమో లేదా ఆ పతాకాన్ని ప్రదర్శించడమో చేయండి.

ఈ ఉద్యమం జాతీయ ధ్వజం తో మనకు ఉన్నటువంటి అనుబంధాన్ని మరింత గా బలపరుస్తుంది."

"ఈ దినాని కి, అంటే జులై 22వ తేదీ కి, మన చరిత్ర లో ప్రత్యేకమైనటువంటి ప్రాసంగికత ఉన్నది. 1947వ సంవత్సరం లో ఇదే రోజు న మన జాతీయ జెండా ను అంగీకరింపచేసుకోవడమైంది. చరిత్ర లోని కొన్ని ఆసక్తిదాయకమైన విషయాల ను నేను మీతో శేర్ చేస్తున్నాను.. వీటిలో మన మూడు రంగు ల జెండా తో జతపడ్డ కమిటీ యొక్క వివరణ తో పాటు పండిత్ నెహ్రూ గారు ఆవిష్కరించిన తొలి త్రివర్ణ పతాకం కూడా ఉంది."

"వలసవాదుల పాలన కు వ్యతిరేకం గా మనం పోరాటాన్ని జరుపుతూ ఉన్నటువంటి కాలం లో స్వతంత్ర భారతదేశాని కి ఒక ధ్వజమంటూ ఉండాలని కల గన్న వారందరి అసాధారణ సాహసాన్ని మరియు ప్రయాసల ను మనం ఈ రోజున స్మరించుకొంటూ ఉంటాం. వారి దార్శనికత కు కార్యరూపాన్ని ఇవ్వడం కోసం మరియు వారు స్వప్నించినటువంటి భారతదేశం యొక్క నిర్మాణం కోసం మనం మన వచన బద్ధత ను పునరుద్ఘాటించుదాం." అని పేర్కొన్నారు.

116 ఆలయాల్లో కేటీఆర్ పేరిట అర్చనలు : తలసాని సాయికిరణ్ యాదవ్

హైదరాబాద్, జులై 22: ఈ నెల 24న టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్‌డే వేడుకలను తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహిస్తామని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. కేటీఆర్ పేరిట 116 ఆలయాల్లో అర్చనలు చేయిస్తామని చెప్పారు. గత ఎనిమిదేండ్లుగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కేక్‌లో రూపొందిస్తామన్నారు. కేక్ కటింగ్ ప్రాంతంలో కాళేశ్వరం, దుర్గం చెరువు త్రీడీ గ్రాఫిక్స్ వచ్చేలా ప్లాన్ చేశామని తెలిపారు.

ఇప్పటి వరకు మంత్రి కేటీఆర్ చేసిన గొప్ప గొప్ప కార్యక్రమాలను డాక్యుమెంటరీ రూపంలో విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.

ది లీడర్ ఫ్రం లోకల్ టు గ్లోబల్ అనే పేరుతో కేటీఆర్ అంచెలంచెలుగా ఎదిగిన విధానం డాక్యుమెంటరీలో పొందుపరిచినట్లు తెలిపారు.

నగరంలోని వివిధ డివిజన్లలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలో హైదరాబాద్‌కు చెందిన టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కూడా ఉంటుందని సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు.

సోనియా, రాహుల్‌పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి -ముద్దసాని సురేష్ మండల పార్టీ అధ్యక్షులు

మహబూబాబాద్, జులై 22 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై పెట్టిన హెరాల్డ్ కేస్ పై ఈడి అక్రమ కేసులు నమోదు చేయాలని ప్రధాన మంత్రి మోడీ, బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. వాటిని వెంటనే రద్దు చేసి బహిరంగ క్షేమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, జిల్లా నాయకులు దుంపల కుమారస్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారాం నాయక్, పూర్ణచందర్, ఓరిగంటి సతీష్ ,వేణు,శ్రీను,జగ్గునాయక్, ఎరుకలి నమ్మయ్య,కరుణాకర్, యాకన్న,రాంబాబు,వినోద్,రాజు,మండల నాయకులు పాల్గొన్నారు

నిండుకుండలా శ్రీశైలం జలాశయం..

కర్నూలు, జులై 22: శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఉంది. ప్రాజెక్టుకు 1,52,396 క్యూసెక్కుల నీరు వస్తుండగా 51,164 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. రేపు ఆనకట్ట గేట్లు ఎత్తడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 881.30 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు కెసాసిటీ 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం 195. 2102 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

పర్యాటకం, ఆతిథ్య రంగాలు భారతదేశంలోనే అతిపెద్ద ఉపాధి కల్పించే రంగాల్లో ఒకటి: శ్రీ జి.కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 22: టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగం భారతదేశంలో అతిపెద్ద ఉపాధిని కల్పించే రంగాలలో ఒకటి మరియు విదేశీ మారక ద్రవ్య సంపాదన (ఈఇఇ) ప్రధాన భాగాన్ని ఉత్పత్తి చేయడానికి దోహదపడుతోంది. 3వ ఖాం (టూరిజం శాటిలైట్ ఖాతా) ప్రకారం 2017-18, 2018-19 మరియు 2019-20 సంవత్సరాలకు దేశ ఉపాధికి పర్యాటకం సహకారం క్రింది విధంగా ఉంది:

18.07.2022 నాటికి, ఇన్‌క్రెడిబుల్ ఇండియా టూరిజం ఫెసిలిటేటర్ (ఐఐటిఎఫ్) బేసిక్ సర్టిఫికేట్ కోర్సు 03 బ్యాచ్‌ల కోసం పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి, దీని కింద మొత్తం 3795 మంది అభ్యర్థులు విజయం సాధించినట్లు ప్రకటించబడింది. వారి పోలీసు ధృవీకరణ పూర్తయిన తర్వాత వారికి సర్టిఫికెట్లు అందించబడతాయి. . ఐఐటిఎఫ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ కోసం సవరించిన మార్గదర్శకాల ప్రకారం, ఇప్పటికే ఉన్న ప్రాంతీయ స్థాయి గైడ్‌లు (ఆర్ ఎల్ జిలు) ఇన్‌క్రెడిబుల్ ఇండియా టూరిస్ట్ గైడ్స్ (ఎమిఉబ)గా పేరు మార్చబడ్డాయి. మొత్తం 1795 ఐఐటిజిలు (అధికారికంగా ఆర్ ఎల్ జిలు అంటారు) రిఫ్రెషర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు.

దేశవ్యాప్తంగా సుశిక్షితులైన మరియు ప్రొఫెషనల్ టూరిస్ట్ ఫెసిలిటేటర్ యొక్క పూల్ ను సృష్టించే లక్ష్యంతో ఐఐటిఎఫ్ సి కార్యక్రమం 01.01.2020 న ప్రారంభించబడింది. ఇది ఒక డిజిటల్ చొరవ, ఇది ఐఐటి ఎఫ్ సి ప్రోగ్రాం కింద ప్రాథమిక, అధునాతన (వారసత్వం మరియు సాహసం), స్పోకెన్ లాంగ్వేజ్ మరియు అభ్యర్థులకు రిఫ్రెషర్ కోర్సుల కోసం ఆన్లైన్ అభ్యాస వేదికను అందిస్తుంది. మార్కెట్ డిమాండ్, టూరిజం వాటాదారుల అభ్యర్థన మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని ఐఐటిఎఫ్ సి కొరకు మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి. ఇటీవల, వాటాదారుల నుంచి అందుకున్న అభ్యర్థన ప్రకారం, ఐఐటిజి (అడ్వాన్స్ ఉ హెరిటేజ్) కోర్సు కోసం గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన డిగ్రీకి కనీస విద్యా ప్రమాణాలను పెంచారు.

ఈ సమాచార

టిటిడికి- 25 టివిఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్లు విరాళం

తిరుమల, జులై 22: టిటిడికి రూ.30 లక్షల విలువైన 25 ఎలక్ట్రిక్ స్కూటర్లను టివిఎస్ మోటార్స్ సంస్థ విరాళంగా అందించింది. ఈ మేరకు టివిఎస్ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదుట ఈ ద్విచక్ర వాహనాలకు పూజా కార్యక్రమం నిర్వహించి.. వాటి తాళాలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు. తిరుమల పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలను అందించిన టివిఎస్ సంస్థకు ఈ సందర్భంగా ఈవో ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టివిఎస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, టివిఎస్ (ఫ్యూచర్ మొబిలిటి) వైస్ ప్రెసిడెంట్ మనోజ్ సక్సేనా, తిరుపతిలోని శ్రీనివాస టివిఎస్ డీలర్ పిఆర్.సిద్ధార్థ్, ప్రతినిధి రాజారెడ్డి, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగని టీఆర్ఎస్ ఎంపీల ఆందోళనలు..

– అధిక ధరలు, జీఎస్టీ భారాలు తగ్గించాలని డిమాండ్
నిరసనలతో అట్టుడుకిన పార్లమెంట్

ఖమ్మం, జులై 22: (నేటినిజం ప్రతినిధి): కేంద్రం పెంచిన ధరలు, జీఎస్టీ భారాలపై టీఆర్ఎస్ ఎంపీలు చేస్తున్న ఆందోళనలు, నిరసనలు శుక్రవారం కూడా కొనసాగాయి. పార్లమెంట్ వెలుపల గాంధీ విగ్రహం వద్ద టీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులతో నిరసనకు దిగారు. అధిక ధరలు తగ్గించాలని నినాదాలు చేశారు. ఇతర విపక్ష పార్టీల ఎంపీలు కూడా తమ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే. కేశవరావు, లోక్‌సభాపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు, ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర, నేతకాని వెంకటేష్, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాములు, దీవకొండ దామోదర్ రావు, బండి పార్థసారథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికార్డ్ క్రియేట్ చేసిన- అమర్‌నాథ్ యాత్ర

న్యూఢిల్లీ, జులై 22: రికార్డ్ క్రియేట్ చేసింది ఈ ఏడాది అమర్ నాథ్ యాత్ర. ఈ ఏడాది మొదటి 22 రోజులకే ఈ రికార్డ్ నమోదైంది. 2,94,040 మంది హిమ శివలింగాన్ని దర్శించుకున్నారు. గతేడాది 60 రోజుల యాత్ర పొడవునా దర్శించుకున్న వారి సంఖ్య 2.85 లక్షల కంటే ఇది ఎక్కువ. ఈ ఏడాది మొత్తం మీద దర్శించుకునేవారి సంఖ్య, ఇటీవలి సంవత్సరాల కంటే ఎక్కువగా ఉంటుందని అమర్ నాథ్ ష్రైన్ బోర్డ్ ప్రకటించింది. ఈ యాత్ర ఆగస్ట్ 15తో ముగియనుంది. 2015లో 3,52,771 మంది, 2016లో 3,20,490 మంది అమర్ నాథ్ గుహను దర్శించుకున్నారు. 2017లో అమర్ నాథ్ గుహను సందర్శించిన వారి సంఖ్య 2,60,003గా ఉంది. ఈ ఏడాది యాత్ర ముగిసే నాటికి సందర్శించుకునే భక్తుల సంఖ్య భారీగా ఉండనుందని తెలుస్తోంది. 4,700 మందితో కూడిన తాజా బృందం భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి అమర్ నాథ్ గుహ దిశగా ప్రయాణమై వెళ్లింది.

ప్రతి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే పోదెం వీరయ్య

కరీంనగర్, జులై 22: (నేటినిజం ప్రతినిధి): గోదావరి వరద ముంపు బాధితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లో పర్యటించారు గోదావరి వరదకు దొంగసమైన రహదారులను పరిశీలించారు వరద బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. మండలంలోని గుమ్మడిదొడ్డి చెరుకూరు కడేకల్ కృష్ణాపురం చంద్రుపట్ల టేకులగూడెం తదితర గ్రామాల్లో పర్యటించిన గోదావరి వరదల వలన వాజేడు మండల పరిధిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరద బాధితులకు తక్షణ సహాయం కింద నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా.. వరద ముంపుకు గురైన గ్రామాల బాధితులకు ఇంటి స్థలాలు కేటాయించి డబ్బులు పెట్రోలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోదావరి వరదల వలన వాజేడు మండలంలోని రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ధ్వంసమైన రహదారుల స్థానంలో నూతనంగా రహదారులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. గ్రామ గ్రామం తిరుగుతూ వరద బాధితులను పరామర్శించి ఓదార్చారు. వరద బాధితులు బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర సరుకులను వరద బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ తల్లడీ ఆదినారాయణ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాట్ల వాసు బాబు కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ బాబు, పూనం రాంబాబు ఎస్.కె ఖాజావలి దాట్ల సుధాకర్ బోలె దేనార్జన్ ఆలం సీతాలు బోదెబోయిన సురేష్ నరేడ్ల రమేష్ గొడ్డే శరత్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పోచమ్మ బోనాలు

హైదరాబాద్, జులై 22: మేడ్చల్ పట్టణ పరిధిలోని కింది బస్తీలో పోచమ్మ తల్లి బోనాల పండుగ గురువారం ఘనంగా జరిగింది. మహిళలు భక్తి, శ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండగను పురస్కరించుకొని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కిందబస్తీ, ఎన్జీవోఎస్ కాలనీల్లో అమ్మవారిని దర్శించుకున్నారు. ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికానర్సింహా రెడ్డి, కౌన్సిలర్లు మణికంఠ గౌడ్, స్వామి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మహేశ్, సాయి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, శివ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, టీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,రామస్వామి, మోహన్‌రెడ్డి, మోనార్క్, దర్శన్, రఫీ, పాషా పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు సంజీవని లాంటిదని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌కు చెందిన గడ్డం రాజు అనే వ్యక్తికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును కార్పొరేటర్ నవీన్ సమక్షంలో బాధిత కుటుంబసభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలకు వైద్యం అందలేదని, నేటి ప్రభుత్వం ప్రతి పల్లె, బస్తీల్లో ఉన్న ప్రజలకు వైద్యం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏకే మురుగేశ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాతృమూర్తి వంగ బాలమణి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి గురువారం బాలమణి మృతదేహానికి నివాళుల ర్పించి లక్ష్మారెడ్డిని ఓదార్చారు. అనంతరం ఉద్దెమర్రి ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి నానమ్మ లలితమ్మ మృతి చెందడంతో కుటుంబీకులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శామీర్‌పేట మండలంలో శుక్రవారం మంత్రి మల్లారెడ్డి పర్యటించనున్నారని ఎంపీపీ ఎల్లూబాయిబాబు, జడ్పీటీసీ అనితాలాలయ్య, తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, తూంకుంట మున్సిపాలిటీలో బోనాల ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు సకాలంలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

ఘట్‌కేసర్ మండల టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైనగారి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు మంత్రి చామకూర మల్లారెడ్డిని గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని సూచించారు. మాజీ సర్పంచ్ శంకర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బసవ రాజు గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు బాలు యాదవ్, కార్మిక విభాగం అధ్యక్షుడు హరి ముదిరాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పవన్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తఫా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు మధు, అనంద్, సుదర్శన్, యాదగిరి, శివ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

హైదరాబాద్, జులై 22: జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశాపుహాల్‌లో బుధవారం కలెక్టర్ హరీశ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. నిధులకు ఎలాంటి కొరత లేదని, ఎన్ని నిధులైనా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు.

ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉన్నదని మంత్రిఅన్నారు. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. అధికారులు ముందస్తు ప్రణాళికతో పని చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలన్నారు. మున్సిపాలిటీల్లో పన్నులను సక్రమంగా వసూలు చేస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పన్ను వసూళ్లలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

నిలిచిపోయిన పనులను గుర్తించి, పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆ పనులను ఇతర కాంట్రాక్టర్లకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతాయన్నారు.

సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలి: కలెక్టర్

అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు వేగవంతం చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తమ సమస్యలు, సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ హరీశ్ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంసన్, డీఆర్వో లింగ్యానాయక్, ప్రణాళిక అధికారి రామ్మోహన్, ఆర్డీవోలు రవి, మల్లయ్య వివిధ విభాగాల అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం

భద్రాద్రి కొత్తగూడెం,జులై 22 ఇటీవల భద్రాచలం వద్ద గోదావరికి భారీ వరదలు వచ్చిన కారణంగా దెబ్బతిన్న పంటలు, ఇండ్లు, రహదారులకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకుకేంద్ర బృందం జిల్లాలో పర్యటించింది.

కేంద్ర ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి నేతృత్వంలో పార్తిభన్ కె.మనోహరన్, కేంద్ర జలసంఘం డైరెక్టర్ రమేష్‌కుమార్, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఎస్ఈ శివకుమార్ కుష్వాహల బృందం శుక్రవారం జిల్లాలోని బూర్గంపాడు మండలం సంజీవరెడ్డి గూడెం, బూర్గంపాడు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.

సంజీవరెడ్డి పాలెం గ్రామంలో దెబ్బతిన్న పత్తి, పొలాలు, దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామన్నారు. అంతకు ముందు కేంద్ర బృందానికి ఐటీడీఏ కార్యాలయంలో పంట నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు.

కార్యక్రమాలలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ హనుమంత రావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతం, ఐటీడీఏ పీవో గౌతం, ఏఎస్పీ రోహిత్ రాజ్, వ్యవ సాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అది, కారి మరియన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీపై కావాలనే బీజేపీ ఈడీ కుట్ర : భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్ జులై 22:కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు పెట్టి ఈడీ కార్యాలయానికి పిలిపించి విచారణ పేరిట వేదింపులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా భట్టి విక్రమార్క హాజరయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ? దేశంలోని మొదటి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నియంత పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. 80 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి దేశాన్ని తాకట్టు పెట్టిన మోడీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సీఎం యడ్యూరప్ప సంచలన ప్రకటన.. వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని స్పష్టం!!

బెంగళూరు, జులై 22: బీజేపీ సీనియర్ నాయకుడు, కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప సంచలన ప్రకటన చేశారు. రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోనని స్పష్టం చేశారు. తన నియోజకవర్గ సీటును తన కొడుకు బీవై విజయేంద్రకు వదులుకుంటున్నానని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో శివమొగ్గ జిల్లాలోని శికారిపుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన కొడుకు పోటీ చేస్తాడని యడ్యూరప్ప వెల్లడించారు.

'నా కొడుకు బీవై విజయేంద్ర కోసం నేను నా అసెంబ్లీ నియోజకవర్గాన్ని వదులుకుంటున్నాను. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని శికారిపుర ఓటర్లను అభ్యర్థిస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేయను' అని బీఎస్ యడ్యూరప్ప స్పష్టం చేశారు. దక్షిణాదిలో అధికారంలో ఉన్న పార్టీలో తనను పక్కన పెట్టారనే వాదనలను ఖండించిన ఒక రోజు తర్వాత యడ్యూరప్ప ఈ సంచలన ప్రకటన చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వబోమని ఆయన పేర్కొన్నారు.

నాపై నమ్మకం ఉంచండి.. బాక్స్ డ్రైన్ పనులు పూర్తి చేయనివ్వండి

హైదరాబాద్, జులై 22: నాపై నమ్మకం ఉంచండి.. బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయనివ్వండని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఎంఆర్‌డీసీ చైర్మన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం లింగోజిగూడ డివిజన్ అల్తాఫ్‌నగర్‌లో బాక్స్ డ్రైన్ పనుల విషయంలో స్థానికులకు ఉన్న సందేహాలను ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయానికి పిలిపించి తీర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. బాక్స్ డ్రైన్ పనుల విషయంలో ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన పనిలేదన్నారు. ఎవరికీ ఎలాంటి నష్టం కలుగకుండా ప్రణాళికాబద్ధంగానే బాక్స్‌డ్రైన్ పనులకు సిద్ధం అయ్యారని అన్నారు. బాక్స్ డ్రైన్ పనులు పూర్తయితే భవిష్యత్తులో ఎలాంటి ముంపు సమస్యలు ఉండబోవన్నారు. కాలనీవాసులు సందేహాలను వీడి బాక్స్ డ్రైన్ పనులు చేపడుతున్న అధికారులకు సహకరించాలని కోరారు. స్థానికులు వెలిబుచ్చిన అభ్యర్థలను తాను పరిగణనలోకి తీసుకుంటున్నానని, మరోసారి అధికారులతో కలిసి కాలనీని సందర్శించి స్థానికులకు నష్టం కలుగకుండా పనులు సాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పర్నె వరప్రసాద్‌రెడ్డి, రాకేశ్‌తాకూర్, వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్, జులై 22:జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం గొడుగులు పంపిణీ చేశారు. నిర్మల్ గాంధీ పార్క్ కూరగాయల మార్కెట్‌లో గురువారం ఉదయం కూరగాయలు అమ్మేవారికి మంత్రి గొడుగులు అందజేశారు.

ఐకేఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ కన్వీనర్ అల్లోల గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 గొడుగులు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. గత కొన్ని రోజులుగా నిర్మల్‌లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు పక్కన, కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా ఎఐఖీ ఫౌండేషన్ తరఫున గొడుగులు పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ కన్వీనర్ గౌతమ్ రెడ్డి తెలిపారు.

రోజంతా ఎండనక, వాననక చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న మహిళలు, వృద్ధులకు నీడనివ్వాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంప్రత్ ఈశ్వర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మజి రాజేందర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, స్థానిక కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, ముత్యం రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

70 శాతం భూ సమస్యలను పరిష్కరించాం

– పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం నందు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మం, జులై 22: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండల పరిధిలోని తాళ్లపెంట, మండలపాడు, లంకపల్లి, కరాలపాడు, గ్రామాల్లో ఎన్నో రోజులుగా పరిష్కారం కానటువంటి భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక అనుమతులు తీసుకువచ్చి పరిశీలించగా 70% భూ సమస్యలను పరిష్కరించామని వాటి వివరాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తెలిపారు. త్వరలోనే మిగిలిన భూ సమస్యలను కూడా పరిష్కరించి పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, అయిలురి వెంకటేశ్వర రెడ్డి, అల్లా జగన్, మందడపు అశోక్, కర్నాటి భద్ర రెడ్డి, తుమ్మలపల్లి లక్ష్మణా రావు, చీకటి చిన్న నరసింహారావు, తదితరులున్నారు.

జవాబుదారీతనంతో పని చేయాలి- సీపీ చంద్రశేఖర్ రెడ్డి

కరీంనగర్, జులై 22: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పెద్దపెల్లి పోలీస్ స్టేషన్, సిఐ కార్యాలయం, ఏసీపి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్కు వస్తుంటారని త్వరిత గతిన వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. 5 ఎస్ ఖచ్చితంగా అమలు చేయాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిసిపి అఖిల్ మహాజన్, ఏసిపి సారంగపాణి, సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ రాజేష్ తో పాటు పలువు పాల్గొన్నారు.



దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

భద్రాద్రి కొత్తగూడెం, జులై 22 (నేటినిజం ప్రతినిధి) :గోదావరి వరద ఉధృతిని శాంతింపజేసి పుణ్యస్థలం భద్రాచలంను రక్షించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సీతారామచంద్ర స్వామి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

శుక్రవారం దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వరద తీవ్రత తగ్గి సామాన్య ప్రజలకు వరద నుండి ఉపశమనం కలిగించి, క్రమంగా మళ్ళీ సాధారణ పరిస్థితులు నెలకొంటున్న సందర్భంగా సందర్భంగా వారికి పూలతో అభిషేకం చేశారు.

తొలుత మంత్రి పువ్వాడకు ఆలయ మర్యాదలతో పూజరులు స్వాగతం పలికారు. శ్రీ సీతరామచంద్ర స్వామి వారికి శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

గోత్రనామాలతో అర్చన జరిపించారు. అనంతరం వేద పండితులు మంత్రి కి వేద ఆశీర్వదం ఇచ్చి స్వామి వారి శేష వస్త్ర కప్పి, స్వామి వారి చిత్ర పటంతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, జులై 22: యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఎగ్జామ్ నిర్వహించనున్నది. ఇందులో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్స్, ఎథికల్ హాకింగ్ కోర్సులు, డిప్లొమా ఇన్ సైబర్ మేనేజ్‌మెంట్, పోస్ట్ డిప్లొమా ఇన్ సైబర్ మేనేజ్‌మెంట్‌కు ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఐటీ రంగం, ఇన్‌ఫర్‌మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజినీర్ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.

ఆసక్తి గల యువతీయువకులు ఆగష్టు 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె కోరారు. వివరాలకు 7893141797, ఆన్‌లైన్‌లో లిలిలి.నిజీఇబతినిటతిజీ.నీతీణ లో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

స్కూళ్ల నిర్వహణను పటిష్టం చేయాలి : జగన్

అమరావతి, జులై 22: టీఎంఎఫ్, ఎస్ఎంఎఫ్‌లను సమర్థవంతంగా వినియోగించుకుని స్కూళ్ల నిర్వహణను పటిష్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివరించారు. విద్యాశాఖ పై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ? ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల రెండో విడత పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సబ్జెక్టులు మరింత నిశితంగా అర్థం అయ్యేలా బోధించేందుకు ప్రతి తరగతిలో ఇంటరాక్టివ్ డిస్‌ప్లేలు లేదా ప్రొజెక్టర్లు పెట్టాలని, వీటి భద్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ బోధన సదుపాయాల వల్ల పిల్లలకూ, ఉపాధ్యాయులకూ మేలు జరుగుతుందని తెలిపారు.

కాకతీయ పద్య కవితా వేదిక, వరంగల్

ఆహ్వానము

శ్రీ మైలవరపు సాయికృష్ణ
(సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, కాలిఫోర్నియా, అమెరికా)

అష్టావధానము

తేదీ: 24-07-2022, ఆదివారం ఉ.9 గం.
వేదిక: ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల (KDC ఎదురుగా), హన్మకొండ

ముఖ్య అతిథి :- 'శతావధాని' శ్రీ ఆముదాల మురళి గారు, తిరుపతి
విశిష్ట అతిథి: :- శ్రీ పేరి దివాకర్ గారు, ప్రిన్సిపాల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల, హన్మకొండ
సంచాలకులు :- 'సమస్యాపృచ్ఛక చక్రవర్తి' శ్రీ కంది శంకరయ్య గారు

-: పృచ్ఛకులు :-

నిషిద్ధాక్షరి :- 'అష్టావధాని' శ్రీ తిరుక్కోవళ్ళూర్ శ్రీహర్ష గారు
సమస్య :- శ్రీ యన్.వి.యన్. చారి గారు
దత్తపది :- 'అష్టావధాని' శ్రీ చేపూరి శ్రీరామ్ గారు
వర్ణన :- శ్రీ కొండా యాదగిరి గారు
న్యస్తాక్షరి :- శ్రీ అక్కెర కరుణాసాగర్ గారు
ఆశువు :- శ్రీమతి తాడూరి అరుణాదేవి గారు
వార గణనము :- శ్రీ పాతూరి రఘురామయ్య గారు
అప్రస్తుత ప్రశంస :- శ్రీ పల్లేరు వీరాస్వామి గారు

కార్యక్రమ నిర్వహణ
శ్రీ గుంటి విష్ణుమూర్తి గారు, శ్రీ సిద్దెంకి బాబు గారు

అందరూ ఆహ్వానితులే

ప్రతి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. ఎమ్మెల్యే వీరయ్య

వరంగల్, జులై 22: గోదావరి వరద ముంపు బాధితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు.

ఈరోజు ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లో పర్యటించారు. గోదావరి వరదకు ధ్వంసమైన రహదారులను పరిశీలించారు. వరద బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. మండలంలోని గుమ్మడిదొడ్డి చెరుకూరు కదేకల్ కృష్ణాపురం చంద్రుపట్ల టేకులగూడెం తదితర గ్రామాల్లో పర్యటించిన గోదావరి వరదల వలన వాజేడు మండల పరిధిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వరద బాధితులకు తక్షణ సహాయం కింద నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా వరద ముంపునకు గురైన గ్రామాల బాధితులకు ఇంటి స్థలాలు కేటాయించి, డబ్బులు, పెట్రోలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోదావరి వరదల వలన వాజేడు మండలంలోని రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, ధ్వంసమైన రహదారుల స్థానంలో నూతనంగా రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ గ్రామం తిరుగుతూ వరద బాధితులను పరామర్శించి ఓదార్చారు.

వరద బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగేవిధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర సరుకులను వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ తల్లడీ ఆదినారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాట్ల వాసు బాబు, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ బాబు, పూనం రాంబాబు, ఎస్.కె ఖాజావలి, దాట్ల సుధాకర్, బోలె దేనార్జున్, ఆలం సీతాలు, బోదెబోయిన సురేష్, నరేడ్ల రమేష్, గొడ్డే శరత్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌ల కుటుంబాలకు నగదును అందజేసిన జిల్లా ఎస్పీ

- అనారోగ్యంతో మరణించిన ఏఆర్ఎస్సై కుటుంబానికి, రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత నగదును అందజేసిన జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, జులై 22 (నేటినిజం ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సై గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మృతిచెందిన ఎస్కె. యాసిన్, కుటుంబానికి మరియు ఇల్లందు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వీరభద్రం, కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చేయూత నగదును చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో పనిచేస్తూ మరణించిన అధికారులు, సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అదే విధంగా పోలీస్ శాఖ తరపు నుండి గానీ, ప్రభుత్వం తరపు నుండి రావాల్సిన అన్ని ప్రతిఫలాలను వీలైనంత త్వరలో వారి కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ సత్యవతి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఏసోబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి విస్తృత పర్యటన

- అధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా
- జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ పీవో, ఎస్పీతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ
- గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు.

భద్రాద్రి కొత్తగూడెం, జులై 22 (నేటినిజం ప్రతినిధి) :ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపద్యంలో భద్రాచలం దుమ్ముగూడెం ప్రధాన రహదారి పైకి వరద నీరు చేరడంతో పూర్తిగా రాకపోకలు స్తంభించాయి..

ఇప్పటికే ముంపు ప్రాంతాల బాధితుల సహయార్థం ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా తరలించిన విషయం తెలిసిందే..

వరద కొంత మేరకు తెరిపించడం, ప్రధాన రహదారులపై నీరు తొలగిపోవడంతో ఆయా ప్రాంతాల్లో మంత్రి పువ్వాడ జడ్పీ చైర్మన్ కొరం కనకయ్య, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, అనుదీప్, ఐటీడీఏ పివో గౌతమ్, ఎస్పీ వినీత్, ఏఎస్పి రోహిత్ రాజ్, వైద్య ఆరోగ్య శాఖధికారి తదితర ఉన్నతాధికారులతో కలిసి నేరుగా పర్యటించారు.

దుమ్ముగూడెం, లక్ష్మి నగరం, సున్నం బట్టి, పర్ణశాల, గోదావరి కరకట్ట, మిథిలా స్టేడియం, తదితర ప్రాంతాలలో పర్యటించి ముంపు ప్రాంతాల బాధితులతో మాట్లాడారు.

స్థానికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ సహాయార్థం అధికారులు చర్యలు చేపట్టాలని, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటు నిత్యం పర్యేక్షిస్తారని బాధితులకు ధైర్యం కల్పించారు. పూర్తిగా కోలుకునే వరకు భోజన సౌకర్యం కల్పిస్తామని, శాశ్వత ప్రాతిపదికన నివాసాల కొసం ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామి ఇచ్చారు.

అధైర్యపడొద్దని, మీకు ప్రభుత్వం అనునిత్యం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కొన్ని రోజులు అరోగ్య పరంగా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీకు అందుబాటులో వైద్య సౌకర్యాలు, మెడిసిన్ ఉంటాయని అన్నారు.

అనంతరం పర్ణశాల ఘాట్ ను సందర్శించారు. వరద తీవ్రతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాలలో పనిచేస్తున్న టీమ్ లు అప్రమత్తం చేయాలన్నారు.

- వరద సహాయక చర్యలపై మంత్రి పువ్వాడ సమీక్షా...

వరదలు తగ్గుముఖం పట్టినందున పారిశుధ్యం, అంటు వ్యాధులు ప్రబల కుండా వైద్య సేవలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఐటీసీ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, అనుదీప్, ఐటీడీఏ పివో గౌతమ్, ఎస్పీ వినీత్, జడ్పీ చైర్మన్ కొరం కనకయ్య తో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరికి పెద్ద ఎత్తున వరద వచ్చినప్పటికి ప్రభుత్వం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణనష్టం జరుగకుండా ప్రజలను కాపాడుకున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి పరిహారం, నిత్యావసర వస్తువులు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

ప్రజలు ఆందోళన పడొద్దని చెప్పారు. వ్యాధులు ప్రబలే కాలమని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించాలని చెప్పారు. కాచి వడబోసిన మంచినీటిని మాత్రమే త్రాగాలని చెప్పారు..

మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాల్లో అత్యవసర వైద్య కేంద్రాలు నిర్వహించి వ్యాధులు ప్రబల కుండా నియంత్రణ చర్యలు చెపట్టాలని, ఆ విదంగా తక్షణ వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మెడిసిన్ అందుబాటులో ఉండాలని, అన్ని ఆసుపత్రులలో, ప్రాథమిక హెల్త్ సెంటర్, వైద్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఇంకా వరద తీవ్రత తగ్గని బాధితులను పునరావాస కేంద్రాల్లోనే కొనసాగించాలని, వారికి కావాల్సిన వసతులు, ఆహారం సమకూర్చాలన్నారు.

ఇప్పటి వరకు వరద తీవ్రత వల్ల కలిగిన నష్టాన్ని ఎదుర్కొగలిగామని, మరో 10రోజులు సిబ్బంది, అధికారులు ఇదే స్ఫూర్తితో పని చేసేలా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

ప్రజలు వరద బారినపడిన వారికి విశిష్ట సేవలందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగాన్ని, అధికారుల సలహాలు, సూచనలు పాటించిన ప్రజలను మంత్రి అభినందించారు.

సహాయక చర్యల్లో బాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పారిశుధ్య కార్యక్రమాలు, ముంపు కుటుంబాల గణన లెక్కింపులో సిసిఎల్ఏ డైరెకరజత్ కుమార్ సైని, రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ డైరెక్టర్ హనుమంత రావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతం, ఖమ్మం సిపి విష్ణు వారియర్, భద్రాద్రి ఎస్పీ డా వినీత్, ఐటిడిఎ పిఓ పోట్రూ గౌతం, ఎఎస్పీ రోహిత్ రాజ్, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున బాగస్వాములై విపత్తు సమయంలో ప్రజలకు అండగా నిలిచారని అభినందించారు.

దేశంలో కొత్తగా 21,880 కరోనా కేసులు, 60 మంది మృతి

న్యూఢిల్లీ, జులై 22: దేశంలో వరుసగా రెండో రోజూ 21 వేలకుపైగా కరోనా కేసులు నమోదయ్యాయి. గురువారం 21,566 మందికి పాజిటివ్ రాగా, కొత్తగా 21,880 మంది కరోనా బారినపడ్డారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4,38,47,065కు చేరింది. ఇందులో 4,31,71,653 మంది బాధితులు కోలుకున్నారు. ఇప్పటివరకు 5,25,930 మంది మృతిచెందగా, మరో 1,49,482 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, గత 24 గంటల్లో కరోనాకు 60 మంది బలవగా, 21,219 మంది డిశ్చార్జీ అయ్యారు.

ఇక కరోనా కేసులు భారీగా నమోదవుతుండటంతో రోజువారీ పాజిటివిటీ రేటు 4.25 శాతానికి పెరిగింది. మొత్తం కేసుల్లో 0.34 కేసులు యాక్టివ్‌గా ఉండగా, రికవరీ రేటు 98.46 శాతం, మరణాలు 1.20 శాతంగా ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 201.30 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని తెలిపింది.

రెండోదశ నాడు - నేడు పనులను వేగవంతం చేయాలి : ఏపీ సీఎం

అమరావతి, జులై 22: ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల రెండో విడత పనులను వేగవంతం చేయాలని ఏపీ సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇవాళ విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సబ్జెక్టులు మరింత నిశితంగా అర్థం అయ్యేలా బోధించేందుకు ప్రతి తరగతిలో ఇంటరాక్టివ్ డిస్‌ప్లేలు లేదా ప్రొజెక్టర్లు పెట్టాలని, వీటి భద్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్మార్ట్ బోధన సదుపాయాల వల్ల పిల్లలకూ, ఉపాధ్యాయులకూ మేలు జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆలోచన చేయాలని పేర్కొన్నారు. టీఎంఎఫ్, ఎస్ఎంఎఫ్‌లను సమర్థవంతంగా వినియోగించుకుని స్కూళ్ల నిర్వహణను పటిష్టం చేయాలని జగన్ వివరించారు. సెప్టెంబరులో 8వ తరగతి విద్యార్థులకు అందించే ట్యాబ్‌లపైనా సీఎం సమీక్షించారు.

కర్ణాటకలో డబుల్ ఇంజిన్.. ఇక్కడి పథకాలు అక్కడ ఎందుకు లేవు - మంత్రి హరీశ్ రావు

సంగారెడ్డి, 22 జులై (నేటి నిజం ప్రతినిధి): పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లోని కంగ్టి మండలానికి మంత్రులు హరీశ్ రావు మరియు స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ వచ్చారు. ఈ సందర్భంగా 1.65 కోట్లతో దెగుల్వాడి నుండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నాణ్యత లేని పనులు చేసి బిల్లులు లేవట్టే వారు. కానీ టి ఆర్ ఎస్ హయాంలో నాణ్యతతో కూడుకున్న పనులు మీకు కనిపిస్తాయి అని, గత 5 ఏళ్లలో రు. 36 కోట్లతో రోడ్లు ఏర్పాటు చేశామని, 54 తండాలు గ్రామ పంచాయతీలుగా చేశామని మరియు కొత్త బిల్డింగ్ కు 25 లక్షలు శాంక్షన్ చేయబోతున్నామని తెలియజేసారు. మరిన్ని రోడ్లకు బీటీ శాంక్షన్ చేస్తామని, తండాల్లో త్రీ ఫేస్ కనెక్షన్ ఇప్పించామని చెప్పారు. 70 ఏళ్లలో కనీసం ఒక్క గిరిజన పాఠశాల లేదు కాని భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక నాలుగు పాఠశాలలు వచ్చాయి, గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అవుతున్నారు అని గుర్తు చేశారు. మంచినీళ్ళ కోసం ఇక్కడి ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు. నీళ్ళు మోసి భుజాలు కాయలు కాసేవని, సీఎం కేసీఆర్ గారు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు అందిస్తున్నారు, రైతులకు ఎలాంటి కష్టం ఉండకూడదని పంట పెట్టుబడి సాయం ఇస్తున్నాము అని అన్నారు. కర్ణాటకలో ఏముంది. రైతు బంధు ఉందా, రైతు బీమా ఉందా, కల్యాణ లక్ష్మి ఉందా అని ప్రశ్నించుకోవాలి అని బీజేపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. కర్ణాటకలో డబుల్ ఇంజిన్ ఎందుకు 500 పించన్ ఇస్తున్నారు. ఇక్కడి లాగే ఎందుకు 2016 ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు. కాస్పు కావాలంటే నాడు బీదర్ పోయేవాళ్ళు, ఇప్పుడు కర్ణాటక నుండి ఇక్కడికి వస్తున్నారు. నారాయణ్ ఖెడ్ లో భవిషత్ లో టి డయాగ్నొస్టిక్ తీసుకువస్తాం అని మంత్రి హరీష్ రావు తెలియచేశారు.

సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు గిరిజన పల్లెలు ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా మారి పోయాయో అభివృద్ధి కళ్ళ ముందే కనిపిస్తున్నది అన్నారు. ఎస్టీ ప్రజల చిరకాల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారు. సీఎం కెసిఆర్ రాష్ట్రంలోని అన్నిగూడెంలు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 3146 మంది ఎస్టీలు కొత్తగా సర్పంచులు అయ్యారాన్నారు. ఎస్టీ సంక్షేమం కోసం బడ్జెట్ లో 600 కోట్లు పెట్టుకున్నామని, అన్ని తండాలకు రోడ్లు వేస్తామని తెలిపారు. గురుకులాలు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలియచేశారు.

వ్యాయామంతో ఆరోగ్యం .. సీపీ చంద్రశేఖర్ రెడ్డి

కరీంనగర్, జులై 22: ప్రతినిత్యం వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు పెద్దపెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? పెద్దపల్లి మున్సిపల్ సహకారంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయాన్నే వ్యాయామం, యోగా చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ అఖిల్ మహాజన్, ఏసీపీ సారంగపాణి, సీఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, అనిల్ కుమార్, ఎస్సై రాజేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఔటర్‌పై సోలార్, తొలుత 21 కి. మీలలో ఏర్పాటుకు సన్నద్ధం..

హైదరాబాద్, జులై 22: మహానగరానికి మణిహారంగా మారిన ఔటర్ రింగ్ రోడ్‌పై సోలార్ రూప్ టాఫింగ్ కారిడార్‌ను నిర్మించడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (హెచ్ఎండీఏ) సిద్ధమవుతుంది. మొదటి విడతలో కనీసం 9 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ముందుగా నానక్‌రాంగూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు 8 కిలోమీటర్ల పొడవున , నార్సింగి నుంచి కొల్లూర్ వరకు 13 కిలోమీటర్ల పొడవున మొత్తం 21 కిలోమీటర్ల పొడవున ఓఆర్ఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో నిర్మించ తలపెట్టిన సైకిల్ ట్రాక్‌పై సోలార్ రూప్ టాప్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రముఖ పర్యావరణవేత్త ఎరిక్ సాల్హెమ్ సౌత్ కొరియాలో రోడ్డు మధ్యలో సోలార్ రూఫ్ టాప్ తో ఉన్న సైకిల్ ట్రాక్ వీడియోను ట్విట్ చేయడంతో ఆ ఆలోచనను మంత్రి కేటీఆర్ అమలు చేయడానికి పూనుకున్నారు. తక్షణమే హైదరాబాద్ చుట్టూరా ఉన్న ఓఆర్ఆర్‌పై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని రెండు నెలల క్రితం హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. దీనితో మున్సిఫల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిఫల్ సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్ స్పందించి ఓఆర్ఆర్‌పై సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేయడంతో ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లు రూపొందించారు. సర్వీస్ రోడ్డు విస్తరణ పనులతో పాటు నిర్మిస్తున్న సైకిల్ ట్రాక్‌పై సోలార్ రూఫ్ టాప్‌ను కూడా చేయడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా పనులన్ని ఒకేసారి పూర్తవుతాయని అధికారులు బావిస్తున్నారు.

చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల టూర్ పై విజయసాయి ట్వీట్

హైదరాబాద్, జులై 22: టీడీపీ అధినేత చంద్రబాబు గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు పర్యటన పై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యంగంగా స్పందించారు. చంద్రబాబును టార్గెట్ చేస్తూ ట్వీట్ పెట్టారు. ఇందులో సాయం అందుతోందయ్యా అంటూ బాధితులు చంద్రబాబుకు చెప్పినట్లున్న వార్తా కథనం క్లిప్ ను కూడా తన ట్వీట్ కు జత చేశారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న చంద్రబాబుకు బాధితులు తమకు సాయం అందడం లేదంటూ మొరపెట్టుకుంటున్నట్లు ఇవాళ టీడీపీ అనుకూల పత్రికల్లో వార్తలొచ్చాయి. దీంతో అదేమీ లేదు తమకు సాయం అందుతోందంటూ బాధితులు చెప్తున్నట్లు వైసీపీ పత్రిక సాక్షిలో వచ్చిన వార్తను తన ట్వీట్ కు జత చేసిన సాయిరెడ్డి? ప్రభుత్వం తమకు భోజనం, మంచినీళ్లు, వసతి కల్పిస్తోందని లంక గ్రామాల ప్రజలు చెప్పడంతో చంద్రబాబుగ్రాఫ్కు గురైనట్లు సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. దీంతో టీడీపీ నేతలు పడవలో నుంచి కిందకు దూకి హడావిడి చేశారన్నారు. ప్రచారం కోసం వరద ప్రాంతాలకు వెళ్తున్న చంద్రబాబు.. అక్కడ కాకుండా శ్రీలంకకు వెళ్తే ఎక్కువ ప్రచారం వస్తుందని సలహా ఇచ్చారు. అసలే సంక్షోభంతో అల్లాడుతున్న శ్రీలంకకు వెళ్లాలంటూ సాయిరెడ్డి చంద్రబాబుకు చేసిన సూచనపై టీడీపీ నేతలు, అభిమానులు మండిపడుతున్నారు.

ఇదిలా ఉంటె నిన్న చంద్రబాబు పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. రాజోలు మండలం సోంపల్లి దగ్గర బోటు దిగుతుండగా బరువు ఎక్కువై నీటిలో బోల్తా కొట్టింది. దీంతో బోటులో ఉన్న టీడీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు నీటిలో పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన మత్స్యకారులు.. అందర్నీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈఘటనలో మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, దేవినేని ఉమా, ఉండి ఎమ్మెల్యే రామరాజు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, తణుకు మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ, కొందరు మీడియా ప్రతినిధులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా నీటిలో పడిపోయారు. నదికి సమీపంలోనే ఈ ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. లైఫ్జాకెట్ల సాయంతో నీటిలో పడిపోయిన వారిని సురక్షితంగా కాపాడారు. అందరూ ఒడ్డుకు చేరిన తర్వాత చంద్రబాబు రాజోలులంక బయల్దేరారు. ఈ ఘటన లో చంద్రబాబుకు ఏ ప్రమాదం జరగకపోవడం తో అంత ఊపిరి పీల్చుకున్నారు.

కేశంపేట్ కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం

హైదరాబాద్, జులై 22: ప్రధాన మంత్రి పోలీసు మెడల్ ఫర్ లైఫ్ సేవింగ్ అవార్డును అందుకున్న కేశంపేట్ కానిస్టేబుల్ శివ కుమార్‌ను సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం అభినందించారు. 2017 అక్టోబరు నెలలో భారీ వర్షాలకు షాద్‌నగర్ మండలం నాగులపల్లి చెరువులో కొట్టుకుపోతున్న స్థానికుడైన శేఖర్ గౌడ్‌ను 100 మీటర్ల దూరం నుంచి తాడు సహాయంతో లోపలికి వెళ్ళి అతనిని క్షేమంగా బయటకు తీసుకువచ్చి ప్రాణాలను కాపాడాడు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు శివ కుమార్ ధైర్య సాహసాలకు ప్రశంసించి ప్రధాన మంత్రి 'పోలీసు మెడల్ ఫర్ లైఫ్ సేవింగ్' అవార్డుకు పంపారు. 2018వ సంవత్సరంలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఈ నెల 14న శివ కుమార్‌కు అందించింది. శివ కుమార్ మెడల్‌ను సీపీ స్టీఫెన్ రవీంద్ర ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ కుశాల్కర్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌లు పాల్గొన్నారు. పోలీసులు తమ విధుల ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలవాలన్ని సీపీ సూచించారు.

గుంతలో ఇరుక్కుపోయిన ఏనుగుపిల్ల.. అర్ధరాత్రి నాలుగు గంటలపాటు కష్టపడి కాపాడిన ఫారెస్ట్ అధికారులు!!

హైదరాబాద్, జులై 22: ఓ ఏనుగుపిల్ల తల్లినుంచి తప్పిపోయి ఇరుకైన గుంతలో ఇరుక్కుపోయింది. అర్ధరాత్రి సమాచారం అందుకున్న ఫారెస్ట్‌సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. తెల్లవారుజామున ఒంటిగంటకు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. దాదాపు నాలుగు గంటలపాటు శ్రమించి, చివరికి ఆ ఏనుగు పిల్లను కాపాడారు. ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

ఈ వీడియోను ఐఎఫ్ఎస్ అధికారి ప్రవీణ్ కాస్వాన్ ట్విటర్‌లో షేర్ చేశారు. ఏనుగుపిల్లను పైకిలాగేందుకు ప్రయత్నించినా అధికారుల వల్ల కాలేదు. ఒక ఎక్స్‌కవేటర్‌తో పెద్ద గుంత తవ్వారు. అనంతరం ఒక అధికారి చీకటి గొయ్యిలోకి దిగి, అప్పటికే అలసిపోయి పడుకున్న ఏనుగుకు తాడును బిగించాడు. మిగతా అధికారులు దాన్ని పైకి లాగారు. చివరగా, పిల్ల ఏనుగును దాని కుటుంబంతో కలిపారు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టగా..అర్ధరాత్రిపూట ఏనుగుపిల్లను కాపాడేందుకు వెళ్లిన అధికారుల అంకితభావాన్ని నెటిజన్లు ప్రశంసించారు.

కేటీఆర్ యుగ పురుషుడు.. ప్రశంసలు కురిపించిన ఎంపీ రంజిత్ రెడ్డి

హైదరాబాద్, జులై 22: టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కేటీఆర్‌కు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఓ వీడియోను రంజిత్ రెడ్డి ట్వీట్ చేశారు. కేటీఆర్ ఓ యుగ పురుషుడు అని కొనియాడారు.

నిబద్ధత, చిత్తశుద్ధికి ప్రతిరూపం.. యువతరానికి కేటీఆర్ గొప్ప స్ఫూర్తి. 140 కిలోమీటర్ల వేగంతో వచ్చే బంతిని కూడా సమయానుగుణంగా కొట్టగలడు. అద్భుతమైన ఐడియాలను సృష్టిస్తాడు. అందరితో అనుబంధాలను పంచుకుంటాడు. ఐడియాలను ప్రచారం చేస్తాడు. కుటుంబం కోసం నిలబడుతాడు. అలాంటి అద్భుతమైన వ్యక్తి కేటీఆర్‌కు సెల్యూట్.. అంటూ ఓ వీడియోను ఎంపీ రంజిత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు అడ్వాన్స్‌గా హ్యాపీ బర్త్‌డే విషెస్ తెలిపారు. కేటీఆర్ ఈ వీడియోను రీ ట్వీట్ చేస్తూ ఎంపీ రంజిత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబాబాద్, జులై 22 (నేటినిజం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి వద్ద జరుగుతున్న 2వ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు.

బ్రిడ్జి నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా బ్రిడ్జికి సమాంతరంగా నిర్మిస్తున్న సర్వీసు రోడ్డు, సీసీ డ్రైన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అరునెలల్లో ఎస్టీపీ నిర్మాణం పూర్తి -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్, జులై 22: దేశంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నగరంలోని ఫతేనగర్‌లో చేపట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) పనులు త్వరలో పూర్తి కానున్నాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఫతేనగర్ ఎల్బీఎస్‌నగర్‌లో చేపట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం పనులను డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ముఖ్య నగరాలలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నగరంలో ఎస్టీపీల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. ఫతేనగర్‌లో 11ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఎస్టీపీ ద్వారా నిత్యం 1000 ఎమ్మెల్డీల మురుగనీరు శుద్ధి అవుతుందని తెలిపారు. జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లి, సురారం, జగద్గిరిగుట్ట ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు ఫతేనగర్‌లో శుద్ధి చేయడం కోసం ఎస్టీపీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఫతేనగర్‌లో నిర్మిస్తున్న ఎస్టీపీ పనులు మరో ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ నిర్మిస్తున్న ఎస్టీపీలో దేసీక్వెన్సియల్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. శుద్ధి చేసిన మురుగునీటిని నాలాలోకి వదులుతారని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో పాటు టీఆర్ఎస్ నేతలు కె రాములు, భిక్షపతి, బాగయ్య, సురేందర్‌నాయుడు, బస్వరాజ్, సాయినాథ్‌గౌడ్, శంకర్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

పేదలకు కష్టకాలంలో అండగా ఉంటుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

ఆషాఢం బోనాల వేడుకలు వైభవంగా సాగాయి. మూసాపేట జనతానగర్‌లోని పోచమ్మ దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయం, నల్లపోచమ్మ దేవాలయాలలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావులు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్.ప్రభాకర్ గౌడ్, సుశీల్‌కుమార్, భాస్కర్‌రావు, శారద, కర్క పెంటయ్య, కర్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బోనాల వేడకలు గురువారం మూసాపేటలో ఘనంగా జరిగాయి. మూసాపేట డివిజన్ పరిధిలోని బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ తూము శ్రావన్ కుమార్, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివిధ కాలనీల్లో అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు.

గోదావరి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సెంట్రల్ టీమ్- క్షేత్రస్థాయిలో ముంపు నష్టంపై అంచనా!

హైదరాబాద్, జులై 22: తెలంగాణలో ఇవ్వాల (శుక్రవారం) సెంట్రల్ టీమ్ పర్యటిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందం వచ్చింది. సౌరవ్ రాయ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన మంత్రివర్గ బృందం భద్రాచలం పట్టణం, గోదావరి వరదలకు తీవ్రంగా దెబ్బతిన్న పరిసర గ్రామాల్లో పరిస్థితులను అంచనా వేసింది.

ఇళ్లు, రోడ్లు, పంటలు, ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాలను బృందం సభ్యులు పరిశీలించారు. బాధిత ప్రజలతోనూ వారు మాట్లాడి నష్ట తీవ్రతను అంచనా వేశారు. వరదల వల్ల జరిగిన నష్టాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కూడా సెంట్రల్ టీమ్ ఐటీడీఏ కార్యాలయంలో చూశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలను జిల్లా కలెక్టర్ డి.అనుదీప్ కేంద్ర బృందానికి వివరించారు. వివిధ శాఖలకు రూ.162 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన అంచనా వేశారు.

అంతకుముందు నిర్మల్ జిల్లాలోని వరద బాధిత ప్రాంతాలను బృందం సందర్శించింది. పొరుగున ఉన్న మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా గత వారం రికార్డు స్థాయిలో ఇన్ ఫ్లో వచ్చిన కడెం డ్యామ్‌ను ఈ బృందం పరిశీలించింది. వరదల వల్ల జరిగిన నష్టాలను నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ బృందానికి వివరించారు.

ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో కూడా పర్యటించి నష్టాలను అంచనా వేసిన బృందానికి విపత్తు నిర్వహణ కార్యదర్శి రాహుల్ బొజ్జా పరిస్థితిని వివరించారు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఈ బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను కలవనుంది. క్షేత్రస్థాయి పరిస్థితి, వివిధ శాఖల నష్టాల అంచనాలపై రాష్ట్ర అధికారులు బృందానికి వివరిస్తారు.

క్షేత్రస్థాయి పరిశీలన, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఇన్‌పుట్‌ల ఆధారంగా ఈ బృందం కేంద్రానికి నివేదికను అందజేసి, వరద సహాయాన్ని సిఫార్సు చేస్తుంది. రాష్ట్రానికి వరద సహాయానికి తక్షణ సాయంగా రూ.1,000 కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం కేంద్రాన్ని అభ్యర్థించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రానికి జరిగిన నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపింది. ప్రాథమిక అంచనాల ప్రకారం వివిధ శాఖలకు దాదాపు రూ.1400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా వేశారు.

యాదగిరిగుట్టపై మహాద్భుత స్వాగత తోరణం

యాదాద్రి, జూలై 22 : యాదగిరిగుట్టపై ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద భక్తిభావం ఉట్టిపడేలా వైటీడీఏ అధికారులు స్వాగత తోరణాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దారు. దాదాపు 92 శాతం పనులు పూర్తికాగా తుది మెరుగులు అద్దుతున్నారు. వారం రోజుల్లో ఈ స్వాగత తోరణం భక్తులకు అందుబాటులోకి రానున్నది. గుట్టపైకి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు నిర్మించిన ప్రథమ, ద్వితీయ ఘాట్ రోడ్లు కలిసే ప్రదేశంలో 40 ఫీట్ల ఎత్తు, 20 ఫీట్ల వెడల్పుతో రెండు మార్గాలు ఉండేలా దీన్ని తీర్చిదిద్దారు.

భక్తులు మొదటి ఘాట్‌రోడ్డు నుంచి కొండకు వచ్చే విధంగా, రెండో ఘాట్ రోడ్డు నుంచి తిరిగి కొండ కిందికి వెళ్లే విధంగా వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. స్వాగత తోరణంపై సాలహారాలను ఏర్పాటు చేసి అందులో చక్కటి దేవతామూర్తులను రూపొందించారు. దీంతోపాటు కాకతీయ పిల్లర్లను నిర్మించడంతోపాటు వాటిపై సింహాకృతులు, ఐరావతాలు, గోపురాలను తీర్చిదిద్దారు. కలశాకృతులు, శంఖు చక్ర, తిరునామాలు, అద్భుతమైన కిటికీలు, కాకతీయ తోరణాలు, దేవతామూర్తులను ఏర్పాటు చేశారు. ఆర్చ్‌పై గల ప్రధాన సాలహారంలో లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల ప్రతిమలు భక్తులను ఎంతగానో ఆకట్టుకోనున్నాయి.

యువజన విభాగం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించండి

– టిఆర్ఎస్ యువజన విభాగం శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య పిలుపు

ఖమ్మం, జూలై 22 (నేటినిజం ప్రతినిధి) :ఆదివారం రోజున కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య యువజన విభాగం శ్రేణులకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం శ్రేణులు జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా "వరద ప్రభావిత" ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు అదేవిధంగా వరద బాధితులకు అండగా నిలిచే వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని నియోజక వర్గ కేంద్రాలలో మరియు మండల కేంద్రాలలో మొక్కలు నాటే కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ మరియు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించగలరని కోరుతున్నాను.

ముంచుకొస్తున్న ఐటీఆర్ గడువు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటంటే..!

న్యూఢిల్లీ, జులై 22: గత ఆర్థిక సంవత్సరా (2021-22)నికి ఆదాయం పన్ను రిటర్న్స్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి గడువు ఈనెలాఖరుతో ముగుస్తున్నది. కొన్నేండ్లుగా ఐటీఆర్ దాఖలులో కేంద్రం పలు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి వేతన జీవి, వ్యాపారి, కార్పొరేట్ సంస్థలు తాము సంపాదించిన ఆదాయం, ఖర్చుల్లో ఐటీఆర్‌లో సమర్పించాల్సిన వివరాలు పెరిగిపోయాయి. ఆదాయం పన్ను విభాగం కూడా ఈ అంశాలన్నీ ఒకే చోటికి తెచ్చి ఐటీఆర్ దాఖలు చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నది. కనుక వేతన జీవులు కాసింత జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఐటీఆర్ సబ్మిట్ చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎటువంటి చిక్కుల్లేకుండా.. సజావుగా ఐటీఆర్ సబ్మిట్ చేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. ఆ జాగ్రత్తలేమిటంటే..

ఏ ఫామ్ సబ్మిట్ చేయాలో నిర్ధారణ ఇలా

ఆదాయం పన్ను రిటర్న్స్ (ఐటీఆర్) ఏ ఫామ్‌లో సబ్మిట్ చేయాలో ముందే నిర్ధారించుకోవాలి. లేకపోతే మీరు సబ్మిట్ చేసే ఐటీ రిటర్న్స్ పత్రాలను ఆదాయం పన్నువిభాగం ఆమోదించకపోవచ్చు. కనుక మీ ఆదాయం, ఆ ఆదాయం మార్గాలు, ఇన్వెస్ట్‌మెంట్లు, ఒకటికంటే ఎక్కువ ఇండ్లు.. ఆదాయ వనరును బట్టి ఐటీఆర్ ఫామ్‌లు మారుతాయి.

వేతనంపైనే ఆధారపడిన వారు ఐటీఆర్-1 ఫామ్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది. ఇక స్టాక్‌మార్కెట్లలోని వివిధ సంస్థల ఈక్విటీల్లో పెట్టుబడులతో లాభనష్టాలు ఎదుర్కొనేవారు, ఇతర ప్రొఫెషనల్, వ్యాపార ఆదాయ మార్గాలు కల వారు ఐటీఆర్-2, షేర్ మార్కెట్లలో ఇంట్రాడే, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్ వ్యాపార లావాదేవీలు జరిపేవారు ఐటీఆర్-3 ఫామ్ సబ్మిట్ చేయాలి.

అందుబాటులోకి ఐటీఆర్ ఫామ్‌లు ఇలా

ప్రస్తుత అంచనా (అసెస్‌మెంట్ ఇయర్) సంవత్సరం 2022-23 (గత ఆర్థిక సంవత్సరం 2021-22)కి ఆదాయం పన్నువిభాగం 90 శాతానికి పైగా నింపిన ఐటీఆర్ ఫామ్‌లను పన్ను చెల్లింపుదారులకు అందుబాటులోకి తెచ్చింది. ఆ ఫామ్ ఒకసారి చెక్ చేసుకుని, వ్యక్తిగత వివరాలు (మీ పేరు, అడ్రస్, ఫోన్, ఈ-మెయిల్) సరిగ్గా ఉన్నాయా.. లేదా.. సరి చూసుకోవాలి. మార్పులేమైనా ఉంటే ఐటీఆర్ ఫామ్‌కి బదులు పోర్టల్‌లోని అప్‌డేట్ విభాగానికి వెళ్లి ఆ వివరాలు పేర్కొన్నాలి.

ఐటీ విభాగం ఇలా ఫామ్-26ఏఎస్.. ఏఐఎస్ రెడీ

వేతన జీవులు చెల్లించాల్సిన పన్ను నిర్ధారణలో పారదర్శకత కోసం ఆదాయం పన్ను విభాగం.. ఫామ్-26ఎఎస్, వార్షిక సమాచార నివేదిక (ఏఐఎస్)లను పన్ను చెల్లింపుదారులకు అందుబాటులోకి తెస్తున్నది. ఈ రెండింటినీ ఒకసారి చెక్ చేసుకుని.. వీటి ఆధారంగా ఐటీఆర్ దాఖలు చేయాలన్న సంగతి గుర్తుంచుకోవాలి. రెండింటి మధ్య తేడాలు ఉంటే.. ఏఐఎస్‌పై ఐటీ విభాగానికి ఫిర్యాదు చేయొచ్చు. అలా ఏఐఎస్‌లో తేడాలపై ఫిర్యాదు చేసి, సమస్య పరిష్కరించుకోకుండా.. అసలు ఫిర్యాదు చేయకుండా ఐటీ రిటర్న్స్ సబ్మిట్ చేస్తే చిక్కులు ఎదురవుతాయని ఆర్థిక వేత్తలు, ఐటీ నిపుణులు చెబుతున్నారు.

ఆదాయం వివరాల నమోదుపై పారదర్శకత

ఒక్కోసారి మీ ఇన్‌కం డిటైల్స్.. ఏఐఎస్‌లో రికార్డు కాకపోతే.. ఆ వివరాలు ఐటీ విభాగానికి తెలియదని కాదు.. మీ ఆదాయ వనరుల వివరాలను నమోదు చేయడంపై పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని ఐటీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకించి ఆస్తుల క్రయ, విక్రయాలు, విదేశాల నుంచి వచ్చే ఇన్‌కం, కంపెనీలో డైరెక్టర్, స్టాక్‌మార్కెట్‌లో లిస్ట్ కాని అన్‌లిస్టెడ్ సంస్థల షేర్ల లావాదేవీల వివరాలను తప్పనిసరిగా ఐటీ విభాగానికి తెలియజేయాల్సిందే.

పన్ను మినహాయింపులు ఇలా

కొన్ని రకాల ఆదాయంపై పన్ను మినహాయింపు ఉంటుంది. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన తదితర పొదుపు పథకాలపై వచ్చే వడ్డీ ఆదాయం.. బంధువల నుంచి (నిబంధనలకు లోబడి) వచ్చే గిఫ్టులు పన్ను మినహాయింపు కిందకొస్తాయి. అలాగని, ఐటీఆర్ దాఖలు సమయంలో ఈ వివరాలు నమోదు చేయడం మరిచిపోవద్దని చెబుతున్నారు.

వివిధ రూపాల్లో మీ ఆదాయం రూ.లక్ష దాటితే ఐటీఆర్ దాఖలు చేసే విషయమై కేంద్రం కొన్ని కొత్త రూల్స్ తెచ్చింది. రూ.2 లక్షలకు పైగా విదేశీ ప్రయాణాలకు ఖర్చు చేసేవారు, వార్షిక ఇంటి విద్యుత్ బిల్లు రూ.లక్ష దాటినా, విదేశీ ఆస్తులు ఉన్నా, బ్యాంకు డిపాజిట్లలలో రూ.50 లక్షల పై చిలుకు ఉంటే, టీడీఎస్ లేదా టీసీఎస్ రూ.25 వేలు దాటితే తప్పనిసరిగా మీరు ఐటీఆర్ సబ్మిట్ చేయాల్సిందే. వీరంతా ఆదాయం పన్ను పరిమితిలోపే ఆదాయం ఉన్నా ఐటీఆర్‌లు దాఖలు చేయాల్సిందే.

ఐటీఆర్ సబ్మిట్ చేయడంతోనే మీ పని పూర్తికాదు. ఐటీఆర్‌ను ఈ-వెరిఫై చేసుకున్నప్పుడే ఐటీఆర్ దాఖలు ప్రక్రియ పూర్తవుతుంది. ఆధార్ ఓటీపీతో తేలిగ్గా ఈ ప్రక్రియ పూర్తి చేయొచ్చు. బెంగళూరులోని ఐటీ విభాగం పీసీసీ కేంద్రానికి ఐటీఆర్-5 ఫామ్ పంపినా సరిపోతుంది. అలా చేయం కంటే ఈ-వెరిఫై చేసుకోవడమే మేలు.

రీఫండ్ కావాలంటే ఇవీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారు రీఫండ్ కోరే వేతన జీవులు తమ బ్యాంకు ఖాతా వివరాలు సరిగ్గా పేర్కొనాల్సి ఉంటుంది. పాన్ కార్డ్ లేదా బ్యాంక్ ఖాతాలో ఉన్న పేరులో తేడాలు ఉంటే రీఫండ్ మొత్తం మీ ఖాతాలో జమ కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కనుక మీరు ముందుగానే బ్యాంక్ ఖాతా వివరాలు వెరిఫై చేసుకోవడం మంచిదని ఐటీ నిపుణులు సూచిస్తున్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

రాజన్న సిరిసిల్ల, జులై 22 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆషాఢమాస బోనాలు పండుగ పురస్కరించుకొని శుక్రవారం బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు .విద్యార్థులు పట్నంలో ర్యాలీ వ డప్పు చప్పుళ్లతో పోతురాజుల నృత్యాలతో విద్యార్థులు భారీగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు . ఈ సందర్భంగా కరస్పాండెంట్ సన్నిధి వెంకట్ కృష్ణ మాట్లాడుతూ పోచమ్మ తల్లి చల్లని దీవెనలుప్రజలపై ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో అమ్మవారిని కోరినట్లు అన్నారు అదేవిధంగా మన సంస్కృతి సంప్రదాయ కాపాడుతూ భావితరాలకు తెలిసేలా ఇలాంటి వేడుకలు విద్యార్థుల నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కల్యాణ్ కుమార్ ,ఉపాధ్యాయుల బృందం , విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినితో అసభ్య ప్రవర్తన.. గౌతమి కాలేజీ ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

హైదరాబాద్, జులై 22: ఓ విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తించిన గౌతమి జూనియర్ కాలేజీ చైర్మన్, ప్రిన్సిపల్ సత్యనారాయణపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల గౌతమి కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న ఓ విద్యార్థినికి ప్రిన్సిపల్ ఫోన్‌లో మాయమాటలు చెప్పి.. సినిమాకు తీసుకెళ్లాడు. సినిమా హాల్లో అమ్మాయితో అసభ్యకరంగా ప్రవర్తించాడు సత్యనారాయణ.

మళ్లీ ఆమెకు ఫోన్ చేసి నీకు స్పెషల్ క్లాస్ తీసుకుంటాను.. కాలేజీకి రావాలని కోరాడు. దీంతో భయపడ్డ బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పింది. బాధితురాలి పేరెంట్స్ హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, సత్యనారాయణను నిన్న రాత్రి అదుపులోకి తీసుకున్నారు.

ఉ

జాతీయ చలన చిత్ర అవార్డులు ప్రకటించిన కేంద్రం-జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా కలర్ ఫొటో

హైదరాబాద్, జులై 22: జాతీయ చలన చిత్ర అవార్డులు ప్రకటించింది కేంద్రం.ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 28అవార్డులు.నాన్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 22అవార్డులు..జాతీయ ఉత్తమ తెలుగు సినిమాగా కలర్ ఫొటో..బెస్ట్ కొరియోగ్రఫీ సంధ్యారాజు..బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్(అలవైకుంఠపురంలో)నిలిచారు. జాతీయ ఉత్తమ నటులుగా సూర్య,అజయ్ దేవగణ్ .. జాతీయ చలనచిత్ర పురస్కారాలు భారతదేశంలో ప్రతిష్ఠాత్మకగా భావించే సినిమా అవార్డులు. ఇవి భారత ప్రభుత్వంచే ఏడాదికి ఒకసారి ప్రకటించబడి రాష్ట్రపతి చేతులు మీదగా గ్రహీతలకు అందజేయబడతాయి.

జాతీయ ఉత్తమ నటులుగా సూర్య..అపర్ణబాలమురళి

హైదరాబాద్, జులై 22: జాతీయ చలన చిత్ర అవార్డులు ప్రకటించింది కేంద్రం.ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 28అవార్డులు.నాన్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 22అవార్డులు..జాతీయ ఉత్తమ తెలుగు సినిమాగా కలర్ ఫొటో..ఆహాలో కలర్ ఫొటో చిత్రం నేరుగా విడుదలయింది. ఈ మేరకు ఆహాలో అత్యంత ఆదరణ పొందింది కలర్ ఫొటో చిత్రం.ఈ చిత్రంలో సుహాస్..చాందిని చౌదరి జంటగా నటించారు.అంగిరేకుల సందీప్ రాజ్ దర్శకత్వం వహించారు. బెస్ట్ కొరియోగ్రఫీ సంధ్యారాజు..బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్..తమన్(అలవైకుంఠపురంలో)నిలిచారు. జాతీయ ఉత్తమ నటులుగా సూర్య,అజయ్ దేవగణ్ .. జాతీయ ఉత్తమ నటి అపర్ణ బాలమురళి.. ఉత్తమ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్(సూరరైపోట్రు).

నాన్ ఫీచర్ ఫిల్మ్22- ఫీచర్ ఫిల్మ్ 28

హైదరాబాద్, జులై 22:శుక్రవారం 68వ జాతీయ చలన చిత్ర అవార్డుల(ఔజీబితినీనిజీశ్రీ ఈతిశ్రీఎ ంలిజీతీటబ)ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమాలు సత్తా చాటాయి. ఉత్తమ తెలుగు చిత్రంగా కలర్ ఫోటో ఎంపికైంది. అలాగే ఉత్తమ కొరియోగ్రఫీ, మేకప్ విభాగాల్లో ..నాట్యం.. ఉత్తమ సంగీత చిత్రంగా ..అల వైకుంఠపురములో చిత్రాలు అవార్డులు దక్కించుకున్నాయి. ఉత్తమ నటుడిగా అవార్డును ఇద్దరు పంచుకోనున్నారు. సూరారైపోట్రు (తెలుగులో ఆకాశం నీ హద్దురా)లోనటనకు గానూ సూర్య, తానాజీలో నటనకు అజయ్ దేవగణ్‌లు ఉత్తమ నటులుగా ఎంపికయ్యారు. అలాగే ఉత్తమ నటిగా అపర్ణా బాలమురళి(సూరారైపోట్రు)ని అవార్డు వరించింది.ఈ ఏడాది మొత్తం 30 భాషల్లో 305 ఫీచర్ ఫిల్మ్స్ ఎంట్రీకి వచ్చాయి. అలాగే నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటరిగిలో 148 చిత్రాలు (20 భాషల్లో)స్క్రీనింగ్ వచ్చినట్లు జ్యూరీ మెంబర్స్ తెలిపారు. ఈ ఏడాది అవార్డులను ఐదు కేటగిరీలుగా విభజించారు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, ఫీచర్ ఫిల్మ్ (28 కేటగిరీలు), నాన్ ఫీచర్ ఫిల్మ్స్ (22 కేటగిరీలు), బెస్ట్ రైటింగ్ సెక్షన్, మోస్ట్ ఫిల్మ్ ఫ్రెండ్లీ స్టేట్ కేటగిరీల్లో అవార్డులు ప్రకటించారు.ఉత్తమ నటుడు: సూర్య (సూరారై పోట్రు), అజయ్ దేవ్‌గణ్ (తానాజీ).. ఉత్తమ నటి అపర్ణ బాలమురళి (సూరారై పోట్రు).. ఉత్తమ చిత్రం :సూరారై పోట్రు (సుధాకొంగర)..ఉత్తమ దర్శకుడు: దివంగత సచ్చిదానందన్ (అయ్యప్పనుమ్ కోషియుం)? ఉత్తమ సహాయ నటి: లక్ష్మీ ప్రియ చంద్రమౌళి (శివ రంజనీయం ఇన్నుమ్ సిలా పెంగళం).. ఉత్తమ సహాయ నటుడు: బిజూ మేనన్ (అయ్యప్పనుమ్ కోషియుం).

రౌడీలు రౌడీషీటర్ల కదలికలపై నిఘా

ఖమ్మం, జులై 22 (నేటినిజం ప్రతినిధి) :చట్టవ్యతిరేక కార్యకలాపాలకు చెక్‌పెట్టేందుకు పోలీస్ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.

రౌడీ షీటర్ల కదలికలు, చీటింగ్ కేసులు, హత్యయత్నం కేసుల్లో తీసుకున్న చర్యలు, కోర్టు రిఫర్ కేసులపై సమీక్ష నిర్వహించారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయం జరిగిన సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..

వీధి రౌడీలు.. కరడుగట్టిన రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిఘా తీవ్రతరం చేయాలని, జిల్లాలో రౌడీయిజం అనేది లేకుండా చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేయాలని ఆదేశించారు.

చట్టవ్యతిరేక చర్యలకు ప్రోత్సహించిన, దౌర్జన్యం, దాడులతో భయభ్రాంతులకు గురి చేసే అల్లరిమూకలపై రౌడీషీట్ ఓపెన్ చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.

పాత నేరస్థులు ప్రస్తుతం ఏం చేస్తున్నారు, వారి దినచర్య ఎలా ఉంది, గతంలో మాదిరి ఇతరులను ఇబ్బందులు పెడుతున్నారా? దౌర్జన్యానికి పాల్పడుతున్నారా? అనే వివరాలను సేకరించి వాటిని ప్రతి రోజూ రిపోర్టు చేయాలని అధికారులకు ఆదేశించారు.

రౌడీషీట్ ఉన్నప్పటికీ మళ్లీ గొడవలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్(ప్రివెంటివ్ ఆఫ్ డిటెంన్షన్ యాక్ట్) ప్రకారం కేసు నమోదు చేసేందుకు చర్యలు తీసుకొవాలన్నారు.

అమాయక ప్రజలను గారడీ మాటలతో మోసం చేసి మల్టీలెవల్ స్కీంల పేరిట కోట్ల రూపాయలు కుచ్చుటోపీ పెడుతున్న ఘటనలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కల్పించి లక్షల రూపాయలు దండుకుంటున్నట్లు వస్తున్న ఫిర్యాదుపై వేగవంతంగా స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆదేశించారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూ దందాలు, కబ్జాలు.. గుట్కా, గంజాయి, కల్తీ విక్రయాలు, యువతను పెడదోవ పట్టించే బెట్టింగ్, పేదల బియ్యం పక్కదారితో పాటు పలు చీకటి దందాలకు, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా పెంచిందన్నారు.. కమిషనరేట్ పరిధిలో గుట్కా, గంజాయిని నిర్మూలించేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నదని తెలిపారు. కోర్టు రిఫర్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి తుది నివేదిక సమర్పించాలని సూచించారు.

హత్యయత్నం కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి నిందుతులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచాలని ఆదేశించారు.

సమావేశంలో ఏసీపీలు భస్వారెడ్డి, వెంకటేశ్, రహమాన్, వెంకటస్వామి, సిఐలు చిట్టిబాబు, శ్రీధర్, సర్వయ్య, రామకృష్ణ, పాల్గొన్నారు.

ఘనంగా బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 22 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ,మాజీ పార్లమెంటు సభ్యుడు బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ పట్టణ ,రూరల్ అర్బన్ అధ్యక్షులు పుల్కం రాజు , గోస్కుల రవి, ఉరి డి ప్రవీణ్ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేసి గుడి ముందుట కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు

ఈసందర్భంగా టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జాతీయ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీ నగల మద్దతు కూడగట్టుకొని పార్టీ నేతకు ఎప్పుడు సిఎం కెసిఆర్ కు చేదోడువాదోడుగా నిలిచిన బోయినపల్లి వినోద్ కుమార్ పార్లమెంటు సభ్యుడుగా రాష్ట్రాభివృద్ధి విశేషంగా కృషి చేశారని అన్నారు స

.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థ పు మాధవి,మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు అర్బన్ ఎంపీపీ బుర్ర వజ్రవ్వ, సెస్ డైరక్టర్ పొలాస నరేందర్, కౌన్సిలర్లు కౌన్సిలర్లు బింగి మహేష్ , యచిమినేని శ్రీనివాసరావు, కొఆప్షన్ సభ్యులు బాబును సర్వర్ , టీఆర్ఎస్ నాయకులు రామతీర్థ పు రాజు, బుర్ర బాబు , భాస్కర్ రావు పీర్ మహమ్మద్, గుడి సె సదానందం , కంకణాల క్రాంతి ,రెడ్డి వేణిపర్శరాములు, గౌస్ బాబా ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ టీచర్ కు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

రాజన్న సిరిసిల్ల, జులై 22 (నేటినిజం ప్రతినిధి): పోషణ్ అభియాన్ కార్యక్రమ అమలులో ఉత్తమ ప్రతిభ కనపరచిన అంగన్వాడీ టీచర్లకు మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. వేములవాడ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ వాణిశ్రీకి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో మంత్రి ప్రశంసా అవార్డును అందించారు. తమ అంగన్వాడీ కేంద్రం పరిధి లో గల గర్భవతులు, బాలింతలు, పిల్లల ఎదుగుదలకు సంబందించిన వివరాలను రక్త హీనత గల వారి వివరాలను ఎప్పటికప్పుడు పోషణ్ ట్రాకర్ (ఆన్లైన్) నందు నమోదు చేస్తూ అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరికి అందించినందుకు ఈ అవార్డు లభించినట్లు ఆమె తెలిపారు. తమ గ్రామానికి గుర్తింపు రావడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన బేబీ కేర్ సబ్బును భారతదేశంలో విడుదల చేసిన సనోసన్

హైదరాబాద్, జులై 22: అత్యంత జాగ్రత్తగా జర్మనీలో తయారుచేసిన సనోసన్ బేబీ కేర్ సబ్బు, సహజసిద్ధమైన తేమను నిలిపి ఉంచడంతో పాటుగా శిశువు యొక్క సున్నితమైన చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.హైదరాబాద్, 22 జూలై 2022 : జర్మనీలో తయారుచేయబడిన ప్రీమియం బేబీ కేర్ బ్రాండ్, సనోసన్ ఇప్పుడు భారతదేశంలో తమ సబ్బును విడుదల చేసింది. మృదువైన ఈ బేబీ కేర్ సబ్బులో ప్రకృతి సహజసిద్ధమైన పదార్థాల నుంచి ఉత్పత్తిచేసిన అంశాలు ఉంటాయి. వీటిలో హైడ్రోలైజ్డ్ పాల ప్రోటీన్, ఆర్గానిక్ ఆలివ్ ఆయిల్ ఉంటాయి. సనోసన్ కేర్ సోప్, చిన్నారుల లేత చర్మాన్ని తేమ కోల్పోకుండా చేయడంతో పాటుగా చర్మం సహజసిద్ధంగా కాంతి వంతంగా ఉండేలా కాపాడుతుంది.సనోసన్ బేబీ కేర్ సోప్ ను భారతదేశంలో స్కిన్‌కేర్‌కు సంబంధించి సుప్రసిద్ధ ఫార్మాస్యూటికల్ కంపెనీలలో ఒకటైన గ్లోడెర్మా భాగస్వామ్యం చేసుకుని మార్కెటింగ్ చేస్తుంది.“గ్లో డెర్మా వద్ద మేము అత్యంత సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన ఉత్పత్తులను చిన్నారుల కోసం అందిస్తున్నాము. సనోసన్ బేబీ కేర్ సోప్‌ను అతి సున్నితమైన శిశువు చర్మం పరిగణలోకి తీసుకుని సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేశారు. దీనిలో హైడ్రోలైజ్డ్ మిల్క్ ప్రోటీన్, ఆర్గానిక్ ఆలీవ్ ఆయిల్ ఉన్నాయి. ఇవి చిన్నారుల లేత చర్మం తేమ కోల్పోకుండా కాపాడతాయి. సనోసన్ బేబీ కేర్ సోప్‌లో ప్రమాదకరమైన రసాయనాలు అయిన ఎస్ఎల్ఎస్/ ఎస్ఎల్ఈఎస్, పారాఫిన్ ఆయిల్, డై లు, సిలికాన్స్ లేదా పారాబెన్స్ ఉండవు” అని గ్లో డెర్మా డైరెక్టర్? సేల్స్ అండ్ మార్కెటింగ్, రాజేంద్ర మెహతా అన్నారు.గ్లో డెర్మా వేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ ఖత్రి మాట్లాడుతూ “ నమ్మకమైన జర్మన్ బ్రాండ్ సనోసన్ , చిన్నారుల లేత చర్మం కాపాడటంలో విభిన్న ఉత్పత్తులు అందించడం ద్వారా సుప్రసిద్ధమైనది. ఇప్పుడు భారతదేశంలో సనోసన్ తమ బేబీ కేర్ సోప్ విడుదల చేసింది. ఇది మృదువైన సబ్బు. సహజసిద్ధమైన పదార్థాలు, క్లీనికల్‌గా పరీక్షించబడిన ఉత్పత్తులను మాత్రమే దీనిలో వాడారు. ప్రీమియం బేబీ సోప్ విభాగంలో అత్యుత్తమ బ్రాండ్‌గా నిలువగలదనే నమ్మకంతో ఉన్నాము'' అని అన్నారు.సనోసన్ బేబీ కేర్ సోప్ ఇప్పుడు భారతదేశంలో సనోసన్ ఇండియా వెబ్‌సైట్ మరియు అమెజాన్, ఫస్ట్ క్రై వెబ్‌సైట్‌ల ద్వారా లభ్యమవుతుంది.

జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ మన్నాన్‌కు సన్మానం

- అంతర్జాతీయ అవార్డు రావడం పట్ల హర్షం

రాజన్న సిరిసిల్ల, జులై 22 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్వర్ బాబు న్ ఆధ్వర్యంలో మజీద్ కమిటీ సభ్యులు ,ముస్లిం సోదరులు కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్ కు బ్రూస్ లీ ఆల్ మార్షల్ ఆర్ట్స్-2022 ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల శుక్రవారం జామ మజీద్లోపూల మాలలు వేసిశాలువాతో ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు సర్వర్ బాబు న్ మాట్లాడుతూ మన్నాన్ కు అంతర్జాతీయ గుర్తింపు పొందిన గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సంస్థ నుండి అవార్డు లభించడం హర్షణీయమని అన్నారు. అబ్దుల్ మన్నాన్ వేములవాడ ఓకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ తరుపున గత 35 ఏళ్ళ నుండి వేలాదిమంది ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో బ్లాక్ బెల్ట్స్, బంగారు పతకాలు సాధించేలా ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

మన్నాన్ శిక్షణలో ఇలాంటి పురస్కారాలు మరెన్నో ఆయనకు వరించాలని వారు అల్లాను వేడుకున్నారు. అనంతరం తనను సన్మానించి మజీద్ కమిటీ సభ్యులకు, ముస్లిం సోదరులకు మన్నాన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ కోశాధికారి అబ్దుల్ రఫీక్ , టీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు షేక్ ఇబ్రహీం, టీఎన్జీవో సంఘంటీఎన్జీవో సంఘం నాయకుడురియాజ్ ,జర్నలిస్టులు షబ్బీర్ వసీమ్ , మజీద్ కమిటీ నాయకులు ఖదీర్ , మహమ్మద్ యూసుఫ్ చాంద్ పాషా , అజీమ్ , రజాక్,మజర్ , సొహైల్ ఖాన్ అర్షద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సిఐ వెంకటేష్

- కందూరు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలు-పట్టణ సీఐ వెంకటేష్

రాజన్న సిరిసిల్ల, జులై 22 (నేటినిజం ప్రతినిధి): కందూరు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలని వేములవాడ పట్టణ సిఐ ఓ వెంకటేష్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి దర్గాకు కందూరు చేయడానికి వెళ్లే ర్యాలీని శుక్ర వారం జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యులర్ దేశంలో ప్రజాస్వామ్య బద్దంగా హిందూ ముస్లిం భాయి భాయి (గంగా జమున తహజీబ్) లా కలిసి ఉంటున్న మనమందరం సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు

. రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కందూరు నిర్వహించడం అభినందనీయమని యూనియన్ నాయకులను అభినందించారు. ఆటో ట్రాలీ నడపే డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్, సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర వాహన ధ్రువీకరణ పత్రాలను తమ వెంట భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో ట్రాలీ యూనియన్ నాయకులు సంపత్, మల్లేశం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల కవితా సంకలనానికి
కవితలకు ఆహ్వానం
విశ్వసాహితీ మరియు అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ సంయుక్తంగా
75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవం
పండుగ సందర్భంగా ప్రచురించదలచిన
బాలల కవితా సంకలనానికి
10-15 సం॥ వయసు బాల బాలికలనుండి
కవితలకు ఆహ్వానం
★ కవిత 10-15 లైన్లకు మించరాదు
★ పేరు, క్లాస్, ఫోన్ నంబర్ మొదలైన వివరాలు
★ 9618895543 వాట్సాప్ నంబరుకు పంపవలెను.
ఆఖరు తేది: 25-7-2022
ఆగష్టు రెండవ వారంలో ఈ కవితా సంకలనం ఆవిష్కరణ జరుగుతుంది
బాల కవులకు సర్టిఫికెట్, కవితల పుస్తకం ప్రదానం చేయడం జరుగుతుంది.
అధ్యక్షులు-కార్యవర్గ సభ్యులు
విశ్వసాహితి మరియు ఎ.బి.బి.యస్.యస్.
సాహితీ సాంస్కృతిక సంస్థలు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.